News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక
Website cknewstv.in

సంపుటి : 05 | సంచిక :229 | ఖమ్మం | బుధవారం, సెప్టెంబర్ 23, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## చదువు, క్రీడలవైపు ప్రోత్సహించాలి



- దళితులు, ఆదివాసీ, గిరిజనుల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం
- దళితులు, ఆదివాసీ, గిరిజనుల కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని
- ఎస్టీలకు 17 శాతం ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని గుర్తు చేశారు
- అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

హైదరాబాద్

దళితులు, ఆదివాసీ, గిరిజనుల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమన్న సీఎం రేవంత్ రెడ్డి దళితులు, ఆదివాసీ, గిరిజనుల కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని తెలిపారు. జనాభా దామాషా ప్రకారం బడ్జెట్ కేటాయిస్తున్నామని, ఇందిరమ్మ ఇళ్లలో 31 శాతం లబ్ధిదారులు దళితులేనని అన్నారు. ఎస్టీలకు 17 శాతం ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని గుర్తు చేశారు. అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. సన్నబియ్యంతో దళిత, గిరిజన వర్గాలకు వివరాలు 2లో..

## పార్లమెంట్‌లో కొత్త రికార్డు

- 40 రోజులైనా ముగియని సెషన్
- కేంద్రం ప్లాన్ ఏంటి?
- ఆగస్టు 13న నిరవధికంగా వాయిదా పడ్డ లోక్‌సభ, రాజ్యసభ
- సాధారణంగా మూడు, నాలుగు రోజుల్లోనే ప్రొరోగ్ అయ్యే సమావేశం
- 40 రోజులుగా అధికారికంగా ముగింపు ప్రకటన లేకపోవడం ఇదే తొలిసారి





## ఉగ్రవాదంపై ప్రకటనలు కావు చర్యలు ముఖ్యం

- పాకిస్థాన్‌పై భారత్ కీలక వ్యాఖ్యలు
- బంగ్లాదేశ్‌తో సంబంధాలపైనా ప్రకటన
- సరిహద్దు ఉగ్రవాదానికి సంబంధించి భారత విదేశాంగ శాఖ కీలక వ్యాఖ్యలు

## ప్రజలకు దసరా గిఫ్ట్



- వచ్చే నెలలోనే వారికి చేతికి డబ్బులు..
- నిరుపేదలకు, ఆసరా కోరుకునే కుటుంబాలకు తెలంగాణ ప్రభుత్వం దసరా పండుగ కానుక ప్రకటించింది.
- ఏళ్ల తరబడి కొత్త పెన్షన్ల కోసం ఎదురుచూస్తున్న లక్షలాది మంది నిరీక్షణకు తెరదించుతూ.. అక్టోబర్ నుంచే కొత్త పింఛన్ల పంపిణీకి పచ్చజెండా
- పండుగకు ముందే అర్హుల చేతికి సొమ్ము అందేలా వెరిఫికేషన్ ప్రక్రియను శరవేగంగా పూర్తి చేయాలని అధికార యంత్రాంగానికి కీలక ఆదేశాలు

## రాజకీయ పోరుకు రణభేరి




- గ్రాడ్యుయేట్ ఎన్నికల కోసం కసరత్తు షురూ
- పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గాల పదవీకాలం మార్చి 2027తో ముగియనుండటంతో, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి అధికారికంగా కొత్త ఓటర్ల జాబితా షెడ్యూల్‌ను విడుదల
- ప్రస్తుత సభ్యులైన సురభి వాణీదేవి , తీన్మార్ మల్లన్న ప్రాతినిధ్యం వహిస్తున్న ఈ రెండు స్థానాల్లో ఎన్నికల కసరత్తు షురూ
- అధికార కాంగ్రెస్, ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్, సీనియర్ పట్టభద్రుల పట్టున్న బీజేపీలతో పాటు స్వతంత్ర అభ్యర్థులు కూడా వ్యూహాలకు పదును పెడుతున్నారు

హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రంలో మరో ఆసక్తికరమైన రాజకీయ పోరుకు రణభేరి మోగింది. మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ మరియు వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గాల పదవీకాలం మార్చి 2027తో ముగియనుండటంతో, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి అధికారికంగా కొత్త ఓటర్ల జాబితా వివరాలు 2లో..




## భారత్- ఒపెక్ చమురు బంధం మరింత బలోపేతం

- ఢిల్లీలో ఉన్నత స్థాయి చర్చలు విజయవంతం!
- ఢిల్లీలో విజయవంతంగా ముగిసిన భారత్
- ఒపెక్ 7వ ఉన్నత స్థాయి ఇంధన చర్చలు
- చమురు మార్కెట్లో స్థిరత్వం, ఇంధన భద్రతపై సమావేశం
- పరస్పర సహకారానికి



## రామమందిరంలో 105 సార్లు విరాళాల చోరీ



## అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలి

- హైదరాబాద్‌లో భారీ వర్షం
- అధికారులను అప్రమత్తం చేసిన సీఎం రేవంత్ రెడ్డి
- హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో వర్షం పడుతోంది
- కుత్బుల్లాపూర్, గాజులరామారం, చింతల్, జగద్గిరిగుట్ట, సూరారం, బహదూర్‌పల్లి, దుండిగల్‌లో వర్షం కురుస్తోంది
- హైదరాబాద్‌లో వర్షాల దృష్ట్యా అధికారులను సీఎం రేవంత్ రెడ్డి అప్రమత్తం చేశారు.

హైదరాబాద్

బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో వర్షం కురుస్తోంది. కూకట్‌పల్లి, ఆల్వాల్, బాలానగర్, కుత్బుల్లాపూర్, మల్కాజిగిరి, కాప్రా, బోయిన్‌పల్లి, గాంధీనగర్, దుండిగల్, రామనగర్, అంబర్?పేట, ఆర్టీసీ క్రాస్ రోడ్స్, ఎస్ఆర్‌నగర్, బోరబండ, కోఠి, లక్డీకపూల్, సైదాబాద్, ఐఎస్‌సదన్, మదనపేట్, మలక్‌పేట్, చాదర్‌ఘాట్, చంపాపేట్, సంతోష్‌నగర్ తదితర ప్రాంతాల్లో కురిసిన వర్షానికి రోడ్లపై నీరు చేరింది. రహదారులపైకి నీరు చేరడంతో మాదాపూర్, టోలీచౌక్ వివరాలు 2లో..

## తెలంగాణ సంస్కృతికి ప్రతీకలుగా విమానాశ్రయాలు



- సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు!
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఆదిలాబాద్, వరంగల్ విమానాశ్రయాలు, ఢిల్లీలోని తెలంగాణ భవన్ నిర్మాణాల్లో రాష్ట్ర చరిత్ర, సంస్కృతి ప్రతిబింబించాలి
- కాకతీయ కళాతోరణం, రామప్ప ఆలయ శిల్పకళను స్ఫూర్తిగా తీసుకొని నిర్మాణాలు చేపట్టాలి
- భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని, అన్ని శాఖల సమన్వయంతో విమానాశ్రయాల మౌలిక సదుపాయాల

హైదరాబాద్

ఆదిలాబాద్, వరంగల్ విమానాశ్రయాలు, ఢిల్లీలోని తెలంగాణ భవన్ నిర్మాణాల్లో తెలంగాణ సంస్కృతి, చరిత్ర, శిల్పకళ ప్రతిబింబించేలా డిజైన్లు రూపొందించాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. కాకతీయ కళాతోరణం, రామప్ప ఆలయం, పిల్లలమర్రి వంటి చారిత్రక కట్టడాల శిల్ప, వాస్తు కళను పరిశీలించి, వాటి స్ఫూర్తితో నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. వరంగల్ విమానాశ్రయం డిజైన్ కాకతీయ చరిత్ర, సంస్కృతిని ప్రతిబింబించేలా ఉండాలన్న అభిప్రాయాన్ని సీఎం గతంలోనూ వ్యక్తం చేశారు. ఆదిలాబాద్, వరంగల్ విమానాశ్రయాలు, ఢిల్లీలోని తెలంగాణ భవన్ నిర్మాణాలపై సీఎం రేవంత్ రెడ్డి మంగళవారం రాష్ట్ర సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో విద్యుత్ లైన్ల మార్పు, వాగుల ప్రవాహాల మళ్లింపు, రహదారుల మార్పు, బీఎస్ఎన్ఎల్ లైన్లు, తాగునీటి సరఫరా పైప్‌లైన్ల మార్పు తదితర అంశాలపై అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. వివరాలు 2లో..

# ప్రజలకు దసరా గిఫ్ట్..




తెలంగాణలోని అర్హులైన నిరుపేదలకు, లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది. రానున్న పండుగ సీజన్‌ను పురస్కరించుకుని అక్టోబర్ నెల నుంచే కొత్త పెన్షన్లను లబ్ధిదారులకు అందించాలని కీలక నిర్ణయం తీసుకుంది. దసరా పండుగకు ముందే అర్హుల చేతికి పెన్షన్ సొమ్ము అందేలా చూడాలని జిల్లా కలెక్టర్లు, క్షేత్రస్థాయి అధికారులకు ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఈ నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా కొత్త పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకుని ఏళ్ల తరబడి నిరీక్షిస్తున్న లక్షలాది మందికి భారీ ఊరట లభించనుంది. ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా వచ్చిన దరఖాస్తులతో పాటు వివిధ వర్గాల నుంచి అందిన అర్జీల క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ప్రభుత్వం అధికార యంత్రాంగాన్ని ఆదేశించింది. గడువులోగా లబ్ధిదారుల జాబితాను సిద్ధం చేయడానికి అవసరమైతే క్షేత్రస్థాయిలో అదనపు సిబ్బందిని నియమించుకుని ప్రక్రియను వేగవంతం చేయాలని స్పష్టం చేసింది.

ముఖ్యంగా సమాజంలో ఆదరణ కోల్పోయిన ఒంటరి మహిళలు, వితంతువుల కేటగిరీలకు ఈ దఫాలో ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వనున్నారు. దరఖాస్తు చేసుకున్న వారిలో ఏ ఒక్క అర్హురాలూ నిబంధనల పేరుతో నష్టపోకూడదని, వంద శాతం పారదర్శకంగా అర్హులందరికీ పెన్షన్ మంజూరు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. వృద్ధాప్య, వికలాంగ, చేనేత, గీత కార్మికులు తదితర వర్గాల పెన్షన్ అర్జీలను కూడా వేగంగా పరిశీలించి ఆమోద ముద్ర వేయనున్నారు.

పండుగ వేళ పేద కుటుంబాల ముఖాల్లో చిరునవ్వులు పూయించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. అర్హుల ఎంపికలో ఎక్కడా రాజకీయ జోక్యం లేకుండా, కేవలం నిర్దేశిత నిబంధనలు, అర్హతల ఆధారంగానే లబ్ధిదారుల జాబితాలను ఖరారు చేయాలని యంత్రాంగానికి స్పష్టమైన మార్గదర్శకాలు అందాయి. జిల్లా కలెక్టర్లు స్వయంగా మండలాల వారీగా సమీక్షలు నిర్వహిస్తూ, దసరా నాటికి ఖాతాల్లో నగదు జమ చేసేందుకు ఏర్పాట్లను ముమ్మరం చేస్తున్నారు.


# రాజకీయ పోరుకు రణభేరి



-మొదటిపేజీ తరువాయి

షెడ్యూల్‌ను విడుదల చేశారు. ప్రస్తుత సభ్యులైన సురభి వాణిదేవి , తీన్మార్ మల్లన్న ప్రాతినిధ్యం వహిస్తున్న ఈ రెండు స్థానాల్లో ఎన్నికల కసరత్తు షురూ కావడంతో అధికార కాంగ్రెస్, ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్, సీనియర్ పట్టభద్రుల పట్టున్న బీజేపీలతో పాటు స్వతంత్ర అభ్యర్థులు కూడా వ్యూహాలకు పదును పెడుతున్నారు.ఈ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియలో అత్యంత కీలకమైన మైలురాయి.. సెప్టెంబర్ 28న విడుదల కానున్న పబ్లిక్ నోటీస్, ఫారం-18 ద్వారా ఓటర్ల నమోదు ప్రారంభం కావడం. గతంలో ఎంతమంది ఓటర్లు నమోదై ఉన్నప్పటికీ, గ్రాడ్యుయేట్ స్థానాల నిబంధనల ప్రకారం పాత ఓటర్ల జాబితా రద్దవుతుంది. ప్రతిసారి కొత్తగా దరఖాస్తు చేసుకోవాల్సిందే. నవంబర్ 6 వరకు ఫారం-18 స్వీకరించి, డిసెంబర్ 30న తుది ఓటర్ల జాబితాను ప్రకటిస్తారు. అంటే, దాదాపు 7 లక్షల మందికి పైగా ఉండే అవకాశం ఉన్న పట్టభద్రుల ఓట్లలో.. ఎవరు ఎక్కువ మంది నిజమైన మద్దతుదారులను ఫారం-18 నింపి ఓటర్లుగా నమోదు చేయించగలుగుతారో, వారికే పోలింగ్ రోజు సగం విజయం ఖాయమవుతుంది.ఈసారి పట్టభద్రుల సమరం చతుర్ముఖ పోటీని తలపిస్తోంది. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేపట్టిన ఉద్యోగ నియామకాలు, జాబ్ క్యాలెండర్, డిఏ, పెన్షన్ అంశాలను ప్రధాన ప్రచారాస్త్రాలుగా మార్చుకుని నిరుద్యోగులు, ఉద్యోగుల ఓట్లను ఆకర్షించేందుకు ప్లాన్ చేస్తోంది. తమ బలాన్ని నిరూపించుకోవడానికి కాంగ్రెస్ యంత్రాంగం క్షేత్రస్థాయి వరకు ఫారం-18 దరఖాస్తులను చేరవేసి రికార్డు స్థాయిలో ఓటర్లను నమోదు చేయించే పనిలో పడింది. అటు ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ పార్టీకి ఇది అతిపెద్ద అగ్నిపరీక్ష. అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల తర్వాత గ్రాడ్యుయేట్ వర్గాల్లో ప్రభుత్వంపై ఉన్న అసంతృప్తిని, నిరుద్యోగ భృతి, జాబ్ క్యాలెండర్ అమలులో జాప్యం వంటి అంశాలను లేవనెత్తి విద్యావంతులను తమ వైపు తిప్పుకోవాలని చూస్తోంది. గతంలో గెలిచిన మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ సీటును నిలబెట్టుకోవడంతో పాటు నల్గొండ-వరంగల్-ఖమ్మంలోనూ బలమైన పోటీ ఇచ్చేందుకు కేటీఆర్, హరీష్ రావులు ప్రత్యేకంగా టీమ్‌లను ఏర్పాటు చేసి ఓటర్ల నమోదు బాధ్యతలను స్థానిక నేతలకు అప్పగిస్తున్నారు.మరోవైపు హైదరాబాద్, రంగారెడ్డి మరియు నల్గొండ పట్టభద్రుల స్థానాల్లో బీజేపీకి సంప్రదాయంగా బలమైన ఓటు బ్యాంకు ఉంది. విద్యావంతులు, ఐటీ నిపుణులు, ఆర్ఎస్ఎస్ అనుబంధ వర్గాల్లో ఆ పార్టీకి మంచి పట్టు ఉంది. కేంద్రంలో అధికారంలో ఉన్న మైలేజ్‌తో పాటు రాష్ట్ర సర్కార్ వైఫల్యాలను ఎండగడుతూ అర్బన్ ప్రాంతాల్లో అత్యధికంగా ఆన్‌లైన్ ద్వారా ఓట్లను నమోదు చేయించే వ్యూహంతో బీజేపీ సమాయత్తమవుతోంది. దీనికి తోడు తీన్మార్ మల్లన్న, ఇతర స్వతంత్ర, యువజన సంఘాల నాయకులు కూడా బరిలోకి దిగుతుండటంతో ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు అత్యంత ఉత్కంఠభరితంగా మారనుంది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయానికి 'అభ్యర్థి ఇమేజ్' ఎంత ముఖ్యమో.. 'ఓటర్ల నమోదు డిజైన్' అంతకంటే వెయ్యింతలు ముఖ్యం. డిగ్రీ సర్టిఫికేట్లు సేకరించి, గెజిటెడ్ అటెస్టేషన్ చేయించి, గడువులోగా ఫారం-18 అధికారులకు చేరేలా ఏ పార్టీ యంత్రాంగం నెట్‌వర్క్‌ను పక్కాగా నడుపుతుందో.. ఆ పార్టీయే మార్చి 2027 పట్టభద్రుల పోరులో విజేతగా నిలుస్తుంది.

# నల్లేరు మీద నడక అవుతుందా... కొత్త అభ్యర్థి



**హైదరాబాద్ :** తెలంగాణ హైకోర్టు అనర్హత వేటు తీర్పుపై సుప్రీంకోర్టుకు వెళ్లారు దానం నాగేందర్. అయితే ఆయన మొదట సుప్రీంకోర్టుకు వెళ్లనని ఖైరతాబాద్ ఉపఎన్నికను నేరుగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నానని ప్రకటించారు. కానీ ఓ చాయిస్ ఉన్నప్పుడు ఎందుకు వదులుకోవడం ఆయన పిటిషన్ వేశారు కానీ..సుప్రీంకోర్టులో ఊరట లభించడం కష్టమేనన్న అభిప్రాయంబలంగా ఉంది. చట్టపరంగా అనర్హత వేటు పడినప్పటికీ, తదుపరి జరిగే ఉపఎన్నికలో పోటీ చేయకుండా నిరోధించే నిబంధన ఏదీ లేదు కాబట్టి దానం నాగేందర్ కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలోకి దిగడం దాదాపు ఖాయమైంది. ఈ పరిణామంతో ఖైరతాబాద్ అసెంబ్లీ నియోజకవర్గానికి ఉపఎన్నిక అనివార్యం కాగా, ఇక్కడ రాజకీయ పరిస్థితులు పూర్తిగా దానం నాగేందర్ చుట్టూనే తిరుగుతున్నాయి.ఖైరతాబాద్ నియోజకవర్గ చరిత్రను పరిశీలిస్తే.. పార్టీల సిద్ధాంతాల కంటే దానం నాగేందర్ వ్యక్తిగత ప్రభావమే ఇక్కడ ఎక్కువ పనిచేస్తుందని స్పష్టమవుతోంది. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఏవైనా సరే.. నియోజకవర్గంలోని ప్రతి బస్తీ, డివిజన్ స్థాయి నేతలతో ఆయనకు దశాబ్దాలుగా ఉన్న ప్రత్యక్ష పరిచయాలు, బలమైన అనుచరగణమే ఆయన ప్రధాన బలం. ఖైరతాబాద్‌లో ప్రత్యేకంగా ఏ ప్రతిపక్ష పార్టీకీ బలమైన సంస్థాగత క్యాడర్ నిర్మాణం లేకపోవడంతో, దానం నెట్‌వర్కే ప్రధాన శక్తిగా నిలుస్తోంది. ఇక పార్టీల సమీకరణాల పరంగా చూస్తే, అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి ఖైరతాబాద్‌తో సంప్రదాయబద్ధంగా పాత ఓటుబ్యాంకు ఉంది. దానం నాగేందర్ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీకి దిగినప్పుడు.. ఆయన వ్యక్తిగత ఇమేజ్, బస్తీల్లో ఉన్న పట్టుకు తోడు కాంగ్రెస్ పార్టీ సంప్రదాయ ఓటుబ్యాంకు, శ్రేణులు ఏకమవుతాయి. దీనికి తోడు రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వ యంత్రాంగం, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల హోదా తోడవటం దానం నాగేందర్‌కు ఉపఎన్నికలో భారీ అడ్వాంటేజ్‌గా మారే అవకాశం ఉందనేది పొలిటికల్ ట్రెండ్స్ చెబుతున్నాయి.ఈ పరిస్థితి ప్రతిపక్ష బీఆర్ఎస్‌కు అతిపెద్ద సవాలుగా మారింది. ఖైరతాబాద్‌లో స్థానికంగా దానం స్థాయి బలమైన, నియోజకవర్గమంతా తెలిసి ఉన్న ప్రత్యామ్నాయ నాయకుడు బీఆర్ఎస్‌కు లేకపోవడం పెద్ద లోటు. గతంలో దానంను నమ్ముకునే అక్కడ బీఆర్ఎస్ రాజకీయం నడిచింది. ఇప్పుడు ఆయననే ఎదుర్కొని నిలబడటానికి బలమైన లోకల్ క్యాడర్, సమర్థుడైన అభ్యర్థి దొరకడం గులాబీ పార్టీకి కత్తిమీద సాము లాంటిదే. ప్రభుత్వ బలం, దానం పర్సనల్ క్యాడర్‌ను తట్టుకుని పోరాడటం బీఆర్ఎస్‌కు అంత తేలికైన విషయం కాదుమరోవైపు భారతీయ జనతా పార్టీ పరిస్థితి కూడా ఇక్కడ ఏమంత ఆశాజనకంగా లేదు. గతంలో తెలుగుదేశం పార్టీ తో పొత్తు ఉన్న సమయంలో మాత్రమే బీజేపీ ఈ నియోజకవర్గంలో విజయం సాధించగలిగింది. ఆ తర్వాత ఒంటరిగా పోటీ చేసిన ప్రతిసారి డిపాజిట్ కోల్పోవడం లేదా నామమాత్రపు ఓట్లకే పరిమితమవ్వడం జరిగింది. నగర పరిధిలో ఉనికి ఉన్నప్పటికీ, ఖైరతాబాద్‌లోని స్థానిక బస్తీ ఓటర్లను ఆకట్టుకునే స్థాయి బలమైన కేడర్ గానీ, అభ్యర్థి గానీ బీజేపీకి కూడా పెద్దగా అందుబాటులో లేరు. ఖైరతాబాద్ ఉపఎన్నిక అనివార్యమైన వేళ, మిగిలిన ప్రతిపక్ష పార్టీల వద్ద గట్టి అభ్యర్థులు, బలమైన క్యాడర్ లేకపోవడం దానం నాగేందర్‌కు ప్లస్ పాయింట్‌గా మారుతోంది. చట్టపరమైన తీర్పు దానంకు ప్రతికూలంగా వచ్చినా, ప్రజాక్షేత్రంలో మాత్రం అధికార పార్టీ బలం, తన సొంత ఇమేజ్, స్థానిక బస్తీ ఓటర్ల మద్దతుతో ఆయన మరోసారి విజయం సాధించే అవకాశాలే మెండుగా ఉన్నాయని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

## చదువు, క్రీడలవైపు ప్రోత్సహించాలి

-మొదటిపేజీ తరువాయి

మంచి భోజనం అందిస్తున్నామని, అత్యాచార ఘటనలపై ప్రభుత్వం మానవీయ కోణంలో స్పందిస్తోందని రేవంత్ రెడ్డి వెల్లడించారు. అత్యాచార బాధితులకు పరిహారాన్ని గ్రీన్‌ఛానల్ ద్వారా విడుదల చేయిస్తున్నామని పేర్కొన్నారు. పిల్లలను చదువు, క్రీడలవైపు ప్రోత్సహించాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. సొంత తల్లిలా ప్రేమ చూపించిన ఇందిరమ్మను ఇప్పటికీ మరిచిపోలేదని, 25 లక్షల ఎకరాలకు అసైన్డ్ పట్టాలు అందించిన ఘనత ఇందిరాగాంధీదని కొనియాడారు. ఇందిరా గాంధీ స్ఫూర్తితోనే ఈ ప్రభుత్వం పనిచేస్తుందని, బడ్జెట్?లో జనాభా దామాషా ప్రకారం బడ్జెట్ కేటాయిస్తున్నామని, ప్రభుత్వం ఈ వర్గాల కోసం చిత్తశుద్ధితో పనిచేస్తోందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో 27.5 లక్షల మంది విద్యార్థులకు నర్సరీ నుంచి పన్నెండో తరగతి వరకు బ్రేక్ ఫాస్ట్ అందిస్తున్నామని, రాష్ట్రంలో 3 కోట్ల 48 లక్షల మందికి తెలంగాణలో సన్న బియ్యం అందిస్తున్నామని, సన్న బియ్యంతో దళిత, గిరిజన వర్గాలకు మంచి భోజనం అందించగలుగుతున్నామని రేవంత్ రెడ్డి వెల్లడించారు. దళితులు, గిరిజనులు, ఆదివాసీలను దృష్టిలో ఉంచుకుని సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని, అత్యాచార ఘటనలపై ప్రభుత్వం మానవీయ కోణంలో స్పందిస్తోందని, బాధితుల నష్టపరిహారాన్ని బడ్జెట్?తో ముడిపెట్టకుండా గ్రీన్ ఛానెల్‌లో విడుదల చేయాలని అధికారులను ఆదేశిస్తున్నానని వెల్లడించారు. చదువొక్కటే జీవితాలను మారుస్తుందని, అట్టడుగు వర్గాలను చదువు వైపు నడిపించకపోతే సమస్య పరిష్కారం కాదని, పిల్లల్ని చదువు వైపు, క్రీడలవైపు ప్రోత్సహించాలని సీఎం కోరారు. రాజకీయాలకి అతీతంగా ఈ వర్గాల అభివృద్ధి చేసుకుందమని, ఈ ప్రభుత్వం మీది మీ కోసం పని చేస్తుందని స్పష్టం చేశారు.

## తెలంగాణ సంస్కృతికి ప్రతీకలుగా విమానాశ్రయాలు..

-మొదటిపేజీ తరువాయి

అధికారుల నుంచి పూర్తి వివరాలు తెలుసుకున్న సీఎం.. విమానాశ్రయాల కాంపౌండ్ వాల్ సమీపం నుంచి రహదారులు నిర్మించి, వాటిని జిల్లా, రాష్ట్ర, జాతీయ రహదారులకు అనుసంధానం చేయాలని సూచించారు. విమానాశ్రయాలకు వచ్చే, వెళ్లే రహదారులు విశాలంగా ఉండటంతో పాటు సమీపంలోని ప్రధాన రహదారులతో అనుసంధానమయ్యేలా ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు.

వివిధ శాఖలు విడివిడిగా పనులు చేపట్టడం వల్ల సమన్వయ లోపంతో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని సీఎం పేర్కొన్నారు. విద్యుత్, ఆర్అండ్‌బీ, తాగునీటి సరఫరా, నీటిపారుదల శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి, బీఎస్ఎన్ఎల్ అధికారులతో కూడా చర్చించాలని సూచించారు. అన్ని పనులను ఏకకాలంలో చేపట్టేలా సమగ్ర ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు.

ప్రస్తుత అవసరాలతో పాటు భవిష్యత్ అవసరాలను కూడా దృష్టిలో పెట్టుకుని విమానాశ్రయాల మౌలిక వసతుల ప్రణాళిక రూపొందించాలని సీఎం సూచించారు. వాగులు, ఇతర నీటి ప్రవాహాలను మళ్లించాల్సిన పరిస్థితి ఉంటే.. విమానాశ్రయ ప్రాంగణంలో లేదా సమీపంలో చెరువులను నిర్మించి, అక్కడి నుంచి నీటి ప్రవాహాలను మళ్లించే అవకాశాలను పరిశీలించాలని తెలిపారు.

అనంతరం ఆదిలాబాద్, వరంగల్ విమానాశ్రయాలతో పాటు ఢిల్లీ తెలంగాణ భవన్ నిర్మాణాలకు సంబంధించిన డిజైన్లను సీఎం పరిశీలించారు. ప్రతి నిర్మాణంలోనూ తెలంగాణ సంస్కృతి, శిల్ప, వాస్తు కళలకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు. డిజైన్లలో పలు మార్పులను కూడా సూచించారు.

ఇప్పటికే వరంగల్ (మామునూరు), ఆదిలాబాద్ విమానాశ్రయాల అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. మామునూరు విమానాశ్రయానికి అవసరమైన భూసేకరణ పూర్తయినట్లు ప్రభుత్వం తెలిపింది. ఆదిలాబాద్ విమానాశ్రయంలో ప్రయాణికుల టెర్మినల్‌తో పాటు కార్గో, ఎంఆర్ఓ, హ్యాంగర్ వంటి సదుపాయాల ఏర్పాటుపైనా ప్రభుత్వం ప్రతిపాదనలు చేసింది. సమీక్షా సమావేశంలో ఆర్అండ్‌బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎంపీలు వేం నరేందర్ రెడ్డి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, విప్ బీర్ల అయిలయ్య, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ ఎన్. శ్రీధర్, ఆర్అండ్‌బీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, విద్యుత్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలి

-మొదటిపేజీ తరువాయి

వంతెనపై వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి. హైదరాబాద్‌లో వర్షాల దృష్ట్యా అధికారులను సీఎం రేవంత్ రెడ్డి అప్రమత్తం చేశారు.

**సహాయక బృందాలను సిద్ధం చేయాలి**

మున్సిపల్ కమిషనర్లు, హైడ్రా, పోలీసు కమిషనర్లను ముఖ్యమంత్రి రేవంత్?రెడ్డి అప్రమత్తం చేశారు. సమన్వయంతో పనిచేస్తూ పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. రోడ్లు, జంక్షన్లు, కాలనీల్లో వర్షపు నీరు నిలవకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. లోతట్టు ప్రాంతాలు, వరద ముప్పు ఉన్న కాలనీలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, నాలాలు, డ్రైనేజీల్లో నీటి ప్రవాహానికి అడ్డంకులు లేకుండా చూడాలని సూచించారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో స్పందించేందుకు సహాయక బృందాలను సిద్ధం చేయాలని రేవంత్ రెడ్డి ఆదేశించారు. కంట్రోల్ రూమ్‌లు నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. క్షేత్రసాయిలో అధికారులు అందుబాటులో ఉంటూ పరిస్థితిని పర్యవేక్షించాలని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని సీఎం రేవంత్?రెడ్డి ఆదేశించారు.

**అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలి**

హైదరాబాద్‌లో వర్షాల దృష్ట్యా అధికారులతో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, గణేశ్ నిమజ్జనాల దృష్ట్యా అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలని, వాటల్ లాగింగ్ పాయింట్ల వద్ద సిబ్బందిని అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. నిలిచిన నీటిని ఎప్పటికప్పుడు తొలగించేలా చర్యలు చేపట్టాలని, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తూ ఇబ్బందులు రాకుండా చూడాలని తెలిపారు. అత్యవసర ప్రయాణాలు మినహా మిగిలిన వాటిని వాయిదా వేసుకోవాలని సూచించారు.

**ఆరెంజ్ హెచ్చరికలు జారీ**

వాయుగుండం ప్రభావంతో తెలంగాణలో ఇవాళ, రేపు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. నేడు 8 జిల్లాలకు అతి భారీ, 20 జిల్లాలకు భారీ వర్ష సూచన ఉన్నట్లు తెలిపింది. భూపాలపల్లి, పెద్దపల్లి, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, ములుగు, మహబూబాబాద్, ఉమ్మడి వరంగల్ జిల్లాలకు అతి భారీ వర్ష సూచన ఉన్నట్లు పేర్కొంది. ఆయా జిల్లాలకు వాతావరణ శాఖ ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది.

## థియేటర్ల బిజినెస్‌లోకి మెగా ఫ్యామిలీ

**హైదరాబాద్ :** టాలీవుడ్ టాప్ హీరోలలో కొంత మంది థియేటర్ బిజినెస్‌లో అడుగు పెట్టారు. తమ పేరుతో మల్టీప్లెక్స్‌లు కట్టారు. సూపర్ స్టార్ మహేష్ బాబుకు 'ఏఎంబీ', ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ఏమో 'ఏఏఏ', మాస్ మహారాజా రవితేజ 'ఏఆర్‌టీ' అంటూ ప్రేక్షకులకు మంచి థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్ ఇవ్వడానికి మల్టీప్లెక్స్‌లు కట్టారు. అల్లు ఫ్యామిలీ కోకాపేట్‌లో 'అల్లు సినిమాస్' నిర్మించింది. ఇప్పుడు ఈ లిస్టులో మెగాస్టార్ చిరంజీవి అడుగు పెడుతున్నారు. గ్రాండ్ ఎంట్రీ ఇవ్వడానికి రెడీ అయ్యారు.హీరోలు అందరితో మల్టీప్లెక్స్ వ్యాపారంలో భాగస్వామిగా ఉన్న ఏసియన్ సినిమాస్ సంస్థతో చిరంజీవి కూడా థియేటర్ వ్యాపారంలో అడుగు పెట్టేందుకు రెడీ అయ్యారు. ప్రపంచంలోనే అత్యంత భారీ సినిమా స్క్రీన్‌ను హైదరాబాద్ సిటీలో ఏర్పాటు చేయడానికి రెడీ అవుతున్నారు. అమెరికాలోని జార్జియా రాష్ట్రంలోని ఫూలర్ ప్రాంతంలో ఉన్న 'రాయల్ సినిమాస్ 14 ఐమాక్స్ డ్యూయల్ లేజర్' స్క్రీన్ ప్రస్తుతానికి ప్రపంచంలోనే అతి పెద్ద స్క్రీన్. ఆ రికార్డు దాని పేరిట ఉంది. ఆ స్క్రీన్ 101 అడుగుల వెడల్పు, 76.2 అడుగుల ఎత్తుతో ఉంటుంది. ఆ థియేటర్ దాదాపు 7,696 చదరపు అడుగుల భారీ వైశాల్యంలో విస్తరించి ఉంది. అంతే కాదు... ఆ థియేటర్‌లో 363 రెక్లైనర్ సీట్లు ఉన్నాయి. హైదరాబాద్‌లో అంత కంటే పెద్ద స్క్రీన్ ఏర్పాటు చేయడానికి చిరంజీవి - ఏసియన్ సినిమాస్ సంస్థ రెడీ అవుతోందని సమాచారం.

# ఏదులాపురం ఇంటిగ్రేటెడ్ భవన నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయండి

- నాణ్యతలో రాజీ పడొద్దు
- రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో ఇంటిగ్రేటెడ్ కార్యాలయాల భవన నిర్మాణ పనుల ఆకస్మిక తనిఖీ



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:** ఏదులాపురం మున్సిపాలిటీలోని వరంగల్ క్రాస్ రోడ్డు వద్ద గల తరుణీ హట్ ప్రాంగణంలో కొనసాగుతున్న ఇంటిగ్రేటెడ్ కార్యాలయాల భవన నిర్మాణ పనులను రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మంగళవారం ఉదయం ఆకస్మిక తనిఖీ చేశారు. పనుల నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడొద్దని, నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ భవన సముదాయం అందుబాటులోకి వస్తే.. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో వివిధ ప్రభుత్వ శాఖల సేవలు ఒకే చోట లభిస్తాయని, ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏదులాపురం మున్సిపల్ చైర్ పర్సన్ పోకబత్తిని అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, మున్సిపల్ కమిషనర్ ఆళ్ళ శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఖమ్మం రూరల్ మండలాధ్యక్షులు తోట వీరభద్రం, పలువురు కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ముత్యాలమ్మ తల్లి యూత్ ఆధ్వర్యంలో ఘనంగా మహా అన్నదానం...

భక్తిశ్రద్ధలతో నిర్వహణ పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తులు..





**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని సెప్టెంబర్ 22

ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గంలోని చింతకాని మండల పరిధిలోని స్థానిక గ్రామంలో ముత్యాలమ్మ తల్లి ఆలయం సమీపంలో ముత్యాలమ్మ తల్లి యూత్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు ఈ అన్నదాన కార్యక్రమాన్ని యూత్ లీడర్ ఆడెపు శ్యాంబాబు లగడపాటి సాయి రేళ్ల రవి వడ్రానపు పరుశురాం ప్రారంభించారు ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన భక్తులు గ్రామస్థులకు నిర్వాహకులు అన్నప్రసాదాన్ని అందించారు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా యూత్ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు ఈ కార్యక్రమంలో ఆకుల రాంబాబు తూము తిరుపతిరావు పాలకుర్తి మురళి పాలకుర్తి శ్రీకాంత్ తూము వెంకటేశ్వర్లు తోట వెంకటేశ్వర్లు ఆకుల వీరబాబు ఎస్ లక్ష్మణ్ తూము లక్ష్మణ్ తూము చందు ఉసికల నాగరాజు పొనుగోటి రాము పోతగాని అశోక్ పోతురాజు త్రివేక్ గోదా వెంకటేశ్వర్లు పోతురాజు నాగార్జున కొమ్మని పుల్లయ్య పర్వత శ్యామ్ తదితరులు పాల్గొన్నారు ముత్యాలమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని యూత్ సభ్యులు తెలిపారు

## నాగులవంచలో ఘనంగా బాల గణేష్ ఉత్సవాలు

బాల గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** నాగులవంచ: గ్రామంలోని ఎన్ఎస్పీ క్వార్టర్స్‌లో శ్రీ బాల గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మూడో వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీ గణపతి నవరాత్రోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మత్కేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు, గజగిరి లక్ష్మీనరసింహస్వామి, శ్రీ కోదండ రామస్వామి దేవాలయాల చైర్మన్ ముత్తినేని వెంకటేశ్వరరావు, సీనియర్ జర్నలిస్టు అంబటి శాంతయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గణపతి నవరాత్రోత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించడం అభినందనీయమన్నారు. ఉత్సవాల సందర్భంగా అన్నదానం నిర్వహించడం ద్వారా భక్తులకు సేవ చేసే అవకాశం లభిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు, దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై గణపతిని దర్శించుకుని అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఆ విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆకాంక్ష
- పలు గణపతి మండపాల్లో ప్రత్యేక పూజలు
- అన్నదాన కార్యక్రమాలు ప్రారంభం
- ప్రశాంత వాతావరణంలో నిమజ్జనాలు నిర్వహించుకోవాలని సూచన



**సికె న్యూస్ ప్రతినిధి కూసుమంచి/ఖమ్మం రూరల్/ఖమ్మం:** విఘ్నాలను తొలగించే ఆ విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆకాంక్షించారు. గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని మంగళవారం పాలేరు, ఖమ్మం నియోజకవర్గాల పరిధిలోని పలు వినాయక మండపాలను ఆయన సందర్శించారు. ఆయా మండపాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి.. అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించారు.

**పలు మండపాల్లో పూజలు**

కూసుమంచి మండలంలోని నాయకన్ గూడెం, గురవాయిగూడెం, ఖమ్మం రూరల్ మండలం తల్లంపాడు, ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్‌రోడ్ వద్ద మారుతినగర్, ఖమ్మం నగరంలోని బేడ జంగాల కాలనీ, శ్రీనగర్ కాలనీల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను మంత్రి సందర్శించారు. గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులతో కలిసి అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించారు.

**ప్రశాంతంగా నిమజ్జనం చేసుకోవాలి**

గణపతి నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించినట్లుగానే నిమజ్జన కార్యక్రమాలను కూడా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని మంత్రి పొంగులేటి సూచించారు. భక్తులందరూ సమన్వయంతో ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమాల్లో..: ఏదులాపురం మున్సిపల్ చైర్‌పర్సన్ పోక బత్తిని అనిత, వైస్‌చైర్మన్ తమ్మినేని నవీన్, కాంగ్రెస్ పార్టీ కూసుమంచి మండల అధ్యక్షుడు బజ్జూరి వెంకటరెడ్డి, ఖమ్మం రూరల్ మండల అధ్యక్షుడు తోట వీరభద్రం, ఏదులాపురం మున్సిపాలిటీ అధ్యక్షుడు బానోత్ కిషోర్, పలువురు సర్పంచ్‌లు, కౌన్సిలర్లు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలి...

- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- వెలుగుమట్ల కాలనీని నవంబర్ 21లోగా అన్ని మౌలిక వసతులతో ఆదర్శ కాలనీగా అభివృద్ధి చేయాలి
- రబీకి ప్రత్యామ్నాయ పంటల కార్యాచరణ ప్రణాళికను సెప్టెంబర్ నెలాఖరులోగా సిద్ధం చేయాలి
- అక్టోబర్ నుంచి జూన్ వరకు పనుల సీజన్‌ను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలి
- ఖమ్మం నగర విద్యుత్ అవసరాలకు పదేళ్ల ప్రణాళిక రూపొందించాలి
- ఖమ్మం నియోజకవర్గ అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్షించిన మంత్రి




**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం :** ఖమ్మం నియోజకవర్గంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత-జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, సిపి సునీల్ దత్‌లతో కలిసి సంబంధిత శాఖల అధికారులతో ఖమ్మం నియోజకవర్గంలోని వివిధ అభివృద్ధి పనులపై సమీక్షించారు.

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ మంచుకొండ ఎత్తిపోతల పథకం పరిధిలోని అన్ని చెరువులను నింపేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. బుగ్గవాగు ఎత్తిపోతల పథకం పనులు చాలా కాలంగా ఆలస్యమవుతున్నాయని, పనులను వెంటనే ప్రారంభించాలని సూచించారు. బుగ్గవాగు నీటిని గ్రావిటీ ద్వారా ఏపీ కాలువలకు అందించవచ్చో పరిశీలించి, అవసరమైన అంచనాలను సవరించి సమర్పించాలని ఆదేశించారు. పనుల పురోగతికి సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు జిల్లా కలెక్టర్‌కు అందజేయాలని తెలిపారు.

మున్నేరు రక్షణ గోడ నిర్మాణానికి సంబంధించి భూసేకరణకు అవసరమైన 10-ఏ మినహాయింపు ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. పనుల పట్ల అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించే ధోరణిని మార్చుకోవాలని, నిర్దేశిత లక్ష్యాలను సాధించేలా బాధ్యతతో పనిచేయాలని అన్నారు. డ్రైనేజీ డిజైన్లు, ఆర్అండ్ఆర్ ప్యాకేజీ లేఅవుట్‌ను త్వరగా తుది రూపంలో సిద్ధం చేయాలని, వచ్చే వర్షాకాలం లోగా పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

సాగునీరు, త్రాగునీటికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రి అన్నారు. గోదావరి జలాలను సక్రమంగా ప్రణాళిక చేసుకుని వినియోగించాలని, ఒక్క ఎకరం పంట కూడా ఎండిపోకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అక్టోబర్ 15 వరకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కాలువలు, షట్టర్లు, నీటి మట్టాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, వచ్చే సీజన్ నుంచి అన్ని నిర్వహణ పనులను వేసవిలోనే పూర్తి చేయాలని ఆదేశించారు.

త్రాగునీటిని జాగ్రత్తగా వినియోగించాలని, నీటి విడుదల సమయాలను ప్రజలకు ముందుగానే తెలియజేయాలని మంత్రి సూచించారు. ఎక్కడా నీటి లీకేజీలు లేకుండా చర్యలు చేపట్టాలని, అవసరమైతే నాగార్జునసాగర్ ప్రాజెక్టు డెడ్ స్టోరేజీ నుంచి కూడా నీటిని ఎత్తిపోసుకునే అవకాశాలను పరిశీలించాలని తెలిపారు.

రోడ్లపై ఎలాంటి ఆక్రమణలు ఉండకూడదని మంత్రి స్పష్టం చేశారు. కేబుల్ బ్రిడ్జి పనులకు మరో నెల రోజుల సమయం మాత్రమే ఉన్నందున పనులను త్వరగా పూర్తి చేయాలని, నవంబర్‌లో హ్యాండోవర్ చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

హ్యామ్ రోడ్లలో ప్రస్తుతం మంజూరైన బలోపేత పనులు అవసరం లేదని, నాలుగు లేన్ల రహదారి విస్తరణను ఇల్లందు వరకు చేపట్టేలా అవసరమైన అంచనాలను సవరించాలని సూచించారు. మెడికల్ కళాశాల హాస్టల్, అడ్మినిస్ట్రేటివ్ భవన నిర్మాణ పనులను వేగవంతం చేసి కేబుల్ బ్రిడ్జితో పాటు ప్రారంభించేలా పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు.

మంజూరైన అన్ని పనులను అక్టోబర్ నుంచి ప్రారంభించేలా సెప్టెంబర్ నెలాఖరులోగా టెండర్లు, ఇతర పత్రాల ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు. అక్టోబర్ నుంచి జూన్ వరకు అనుకూలమైన పనుల సీజన్‌ను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని తెలిపారు.

వచ్చే రబీ సీజన్‌కు వ్యవసాయ శాఖ అధికారులు ఇప్పటి నుంచే పంటల ప్రణాళిక సిద్ధం చేయాలని మంత్రి సూచించారు. నాగార్జునసాగర్‌లో నీటి లభ్యత లేకపోవడం, కాలువల ద్వారా సాగునీటి పరిస్థితి, భూగర్భ జలాల లభ్యత, విద్యుత్ సరఫరా వంటి అంశాలను దృష్టిలో ఉంచుకుని వరి సాగును తగ్గించి ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి పెట్టాలని తెలిపారు. సెప్టెంబర్ నెలాఖరులోగా ప్రత్యామ్నాయ రబీ కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని, అవసరమైన విత్తనాలను ముందుగానే అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.

ఎల్‌నినో పరిస్థితులను అనుకూలంగా వినియోగించుకుని ఆయిల్‌పామ్ సాగును విస్తృతంగా పెంచాలని సూచించారు.

ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి అర్హులైన లబ్ధిదారులను వెంటనే ఎంపిక చేసి ఇళ్లను మంజూరు చేయాలని మంత్రి ఆదేశించారు. గుడిసెల్లో నివసిస్తున్న వారికి మొదటి ప్రాధాన్యత, శిథిలావస్థకు చేరిన ఇళ్లలో నివసిస్తున్న వారికి తదుపరి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అర్హులైన వారికే ఇళ్లు అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

వెలుగుమట్ల కాలనీలోని అన్ని ఇళ్లను నవంబర్ 21లోగా పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. రోడ్లు, అంగన్‌వాడీ కేంద్రం, విద్యుత్ లైన్లు, డ్రైనేజీ తదితర అన్ని మౌలిక వసతుల పనులను పూర్తి చేసి కాలనీని ఆదర్శ కాలనీగా అభివృద్ధి చేయాలని సూచించారు. ప్రతి ఇంటికి సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేసేలా ప్రధానమంత్రి సూర్యఘర్ యోజనను అనుసంధానం చేయాలని, మున్సిపల్ శాఖతో సమన్వయం చేసుకుని చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

ఖమ్మం నగరానికి వచ్చే పదేళ్లలో అవసరమయ్యే విద్యుత్‌ను అంచనా వేసి సబ్‌స్టేషన్లను ప్రణాళిక చేయాలని మంత్రి సూచించారు. ముఖ్యమైన ప్రాంతాల్లో విద్యుత్ కేబుళ్లతో పాటు అవసరమైన ఇతర కేబుళ్లను భూగర్భంలో ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. రహదారి విస్తరణ, భూగర్భ కేబుళ్లు, తదితర పనులను అన్ని శాఖల సమన్వయంతో చేపట్టాలని ఆదేశించారు.

గృహజ్యోతి పథకం లబ్ధిదారులకు దశల వారీగా సోలార్ రూఫ్‌టాప్ ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలించి కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు.

పాఠశాలలు, హాస్టళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని మంత్రి అన్నారు.

అన్ని పాఠశాలలు, హాస్టళ్లను తనిఖీ చేసి అవసరమైన పనులను చేపట్టాలని, అన్ని రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో కనీస మౌలిక వసతులు ఉండేలా చూడాలని ఆదేశించారు.

ఖమ్మంలోని యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ పనులను వచ్చే జూన్ లోగా పూర్తి చేయాలని, రాష్ట్రంలో తొలి యంగ్ ఇండియా స్కూల్‌గా ఖమ్మం పాఠశాలను ప్రారంభించేలా అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.

ఖమ్మంలో షాదీఖానా నిర్మాణానికి అనువైన స్థలాన్ని, హరిత భవన్‌కు అవసరమైన స్థలాన్ని గుర్తించి ప్రతిపాదనలు పంపాలని రెవెన్యూ అధికారులను మంత్రి ఆదేశించారు. కమ్యూనిటీ అసోసియేషన్లకు భూమి కేటాయింపులను ఒకే ప్రాంతంలో చేపట్టేలా స్థలాన్ని గుర్తించి అవసరమైన కేటాయింపులు చేయాలని సూచించారు.

జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ మంచుకొండ ఎత్తిపోతల పథకం పరిధిలోని చెరువులను నింపుతున్నట్లు తెలిపారు. మున్నేరు రక్షణ గోడ మిగిలిన పనులను వేగవంతం చేస్తున్నామని తెలిపారు.

పంచాయతీరాజ్ శాఖ పరిధిలో హ్యామ్ రోడ్లకు సంబంధించి 10 పనులకు రూ.36.60 కోట్ల మంజూరు లభించిందని, టెండర్ ప్రక్రియ పూర్తయిందని, నెల రోజుల్లో పనులు ప్రారంభిస్తామని కలెక్టర్ తెలిపారు.

ఖమ్మం నియోజకవర్గంలో ఏడు కొత్త సబ్‌స్టేషన్లు ప్రతిపాదించామని, వాటికి అవసరమైన భూములు కేటాయించామని కలెక్టర్ తెలిపారు. భూగర్భ విద్యుత్ కేబుళ్ల ఏర్పాటుకు అంచనాలు సిద్ధం చేసి ప్రభుత్వానికి సమర్పించినట్లు వెల్లడించారు.

ఈ సీజన్‌లో జిల్లాలోని 20 మండలాల్లో వర్షపాతం లోటు ఉన్నప్పటికీ గత ఏడాదితో పోలిస్తే సాగు విస్తీర్ణం కేవలం 7 వేల ఎకరాలు మాత్రమే తగ్గిందని తెలిపారు. పెసర సాగు విస్తీర్ణం పెరిగిందని, ఈ ఏడాది అదనంగా 5 వేల ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు చేపట్టినట్లు వివరించారు.

ఖమ్మం ఖిల్లా రోప్‌వే దిగువ స్టేషన్ పనులు కొనసాగుతున్నాయని, 2027 మార్చి నాటికి పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు.

ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్‌లో మంజూరైన 137 పనుల్లో 54 పనులు పూర్తయ్యాయని, మరో 54 పనులు పురోగతిలో ఉన్నాయని అధికారులు తెలిపారు. నీటి నిల్వ సమస్యలను పరిష్కరించామని, ప్రధాన రహదారులపై యంత్రాలతో స్వీపింగ్ నిర్వహించడం ద్వారా మెరుగైన ఫలితాలు వస్తున్నాయని వివరించారు.

ఈ సమీక్షలో సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఖాదర్ బాబా, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా అధికారులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రామవరం రెవెన్యూ పరిధిలో భూ రీ-సర్వే పనులను పరిశీలించిన కలెక్టర్ అంకిత్

- నెలన్నరలోగా రీ-సర్వే పనులు పూర్తి చేయాలి: కలెక్టర్ అంకిత్
- పట్టా, అసైన్‌మెంట్, అటవీ భూముల హద్దులను రికార్డుల ఆధారంగా నిర్ధారించాలి.



**సి కె న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 22,** కొత్తగూడెం మండలం రామవరం రెవెన్యూ పరిధిలో కొనసాగుతున్న భూ రీ-సర్వే పనులను జిల్లా కలెక్టర్ అంకిత్ మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సుజాతనగర్--రామవరం--గరీబ్‌పేట ట్రైజంక్షన్ వద్ద జరుగుతున్న సర్వే పనులను పరిశీలించి, పురోగతి, భూ హద్దుల నిర్ధారణ, సర్వే నంబర్లు, భూముల విస్తీర్ణ వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.రామవరం రెవెన్యూ పరిధిలో సుమారు 1,950 ఎకరాల భూమికి రీ-సర్వే నిర్వహించాల్సి ఉందని అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఇప్పటికే గ్రామ సరిహద్దుల నిర్ధారణతో పాటు అటవీ భూముల హద్దుల పరిశీలన చేపట్టినట్లు తెలిపారు. సర్వే పరిధిలో సుమారు 146 ఎకరాల అటవీ భూమి ఉన్నట్లు వెల్లడించారు.

సర్వే నంబర్లు 23, 30, 31 తదితర ప్రాంతాల్లో జరుగుతున్న పనులను కలెక్టర్ పరిశీలించారు. సర్వే నంబర్ 20లో పట్టా, అసైన్‌మెంట్, అటవీ భూములు కలిసివున్నందున రికార్డుల ఆధారంగా ఆయా భూముల హద్దులను స్పష్టంగా నిర్ధారించాలని సూచించారు. ఇప్పటికే అటవీ భూముల హద్దులు నిర్ధారించిన ప్రాంతాల్లో ఎలాంటి జాప్యం లేకుండా మిగిలిన రీ-సర్వే పనులను పూర్తి చేయాలని ఆదేశించారు.

సర్వే పరిధిలో పోడు సాగు భూములు ఉన్నాయని, అర్హులైన వారికి ఆర్‌ఓఎఫ్ఆర్ చట్టం కింద హక్కులు కల్పించినట్లు అధికారులు తెలిపారు. సుమారు 420 మందికి పైగా పట్టాదారులు ఉన్నారని, వారిలో గిరిజనులు, ఇతర వర్గాలకు చెందిన వారు ఉన్నట్లు వివరించారు. రీ-సర్వే ద్వారా భూ హద్దులు స్పష్టమయ్యేలా, హక్కుదారులకు ప్రయోజనం కలిగే విధంగా భూ రికార్డులను పక్కాగా రూపొందించాలని కలెక్టర్ సూచించారు.

సమ్మక్క గద్దె సమీప ప్రాంతం నుంచి సుమారు 2.3 నుంచి 2.5 కిలోమీటర్ల మేర సరిహద్దు సర్వే నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. ఈ ప్రాంతంలో ఉన్న పాత సరిహద్దు రాళ్లు, మ్యాప్‌లు, రికార్డులను పరిశీలించి హద్దులను ఖచ్చితంగా నిర్ధారించాలని కలెక్టర్ ఆదేశించారు.

రీ-సర్వే పనులను ప్రణాళికాబద్ధంగా వేగవంతం చేసి నెలన్నరలోగా మొత్తం ప్రక్రియను పూర్తి చేయాలని కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుంటూ భూ హద్దులను స్పష్టంగా నిర్ధారించి, భూ రికార్డుల్లో ఎలాంటి అయోమయానికి తావులేకుండా సర్వే ప్రక్రియను పూర్తి చేయాలని స్పష్టం చేశారు.

ఈ పరిశీలనలో తహసీల్దార్ పుల్లయ్య, సర్వేయర్ అశోక్, ఆర్ఐ గణపతి, లైసెన్సుడ్ సర్వేయర్లు, రెవెన్యూ సిబ్బంది, అటవీశాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పోషకాహారంతోనే ఆరోగ్యకర సమాజం.

- తిరుమలాపురంలో అవగాహన కార్యక్రమం.







**, సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** సెప్టెంబరు 22:చిన్నారులకు పౌష్టికాహారం అందించడంతోనే ఆరోగ్యకర సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని తిరుమలాపురం సర్పంచి చాపలమడుగు వీరబాబు అన్నారు. చింతకాని మండలం తిరుమలాపురం అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు పోషకాహారంపై మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచి మాట్లాడుతూ చిన్నారుల ఎదుగుదలకు సమతుల్య ఆహారం ఎంతో అవసరమన్నారు. పప్పులు, ఆకుకూరలు, కూరగాయలు, పాలు, గుడ్లు, చిరుధాన్యాలను ఆహారంలో భాగం చేయాలని సూచించారు.అంగన్వాడీ కేంద్రాల్లో ఆహారం నాణ్యత, పరిశుభ్రత, తాగునీటిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని చెప్పారు. గ్రామంలో ఏ చిన్నారి పోషకాహార లోపంతో బాధపడకుండా చూడటమే లక్ష్యమన్నారు. అంగన్వాడీ కేంద్రాల బలోపేతానికి గ్రామపంచాయతీ తరఫున సహకరిస్తామని తెలిపారు.

ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సత్యవతి మాట్లాడుతూ తక్కువ బరువు, పోషకాహార లోపంతో ఉన్న చిన్నారులను గుర్తించి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. వారికి పాలు, గుడ్లు, అదనపు పోషకాహారం అందించడంతో పాటు అవసరమైతే వైద్యుల సూచనల మేరకు పరీక్షలు, చికిత్స అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పోషకాహార పదార్థాలను ప్రదర్శించి వాటిని పిల్లలకు అందించే విధానాన్ని తల్లులకు వివరించారు.

అనంతరం పోషకాహార లోపాన్ని నివారించి ఆరోగ్యకర సమాజ నిర్మాణానికి కృషి చేస్తామని సత్యవతి ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచి నాగమణి, ప్రధానోపాధ్యాయురాలు స్వాతి, అంగన్వాడీ టీచర్ నాగ సితారత్నం, ఇందిరమ్మ డెయిరీ సీసీ కనకపుడి వెంకటేశ్వర్లు, గ్రామదీపిక బెజవాడ సావిత్రి, అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు, గ్రామపెద్దలు, తల్లులు గోగుల శిరీష, దీపిక, పార్వతి, రేణుక, కమల, చిన్నారులు పాల్గొన్నారు.

# రిమ్స్ అగ్నిప్రమాద ఘటనపై సమగ్ర విచారణ



### ఎలక్ట్రికల్, ఫైర్, సివిల్ స్ట్రక్చర్ సేఫ్టీ ఆడిట్‌లు నిర్వహించాలి
### రిమ్స్‌ను 950 పడకల సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిగా అభివృద్ధి చేస్తాం
### రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

**సికె.న్యూస్. ప్రతినిధి. ఆదిలాబాద్:** ఆదిలాబాద్‌లోని రాజీవ్ గాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (రిమ్స్) ఆస్పత్రిలోని ప్రత్యేక నవజాత శిశు సంరక్షణ విభాగంలో సోమవారం రాత్రి జరిగిన అగ్నిప్రమాద ఘటనపై రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.మంగళవారం రిమ్స్ ఆస్పత్రిని సందర్శించిన మంత్రి, అగ్నిప్రమాదం జరిగిన నవజాత శిశు వార్డును పరిశీలించారు. ప్రమాద సమయంలో చేపట్టిన సహాయక చర్యలు, చిన్నారుల ప్రస్తుత వైద్య పరిస్థితి, చికిత్స అందుతున్న విధానం, తీసుకున్న తక్షణ చర్యలపై జిల్లా కలెక్టర్ రాజర్షి షా, రిమ్స్ అధికారులు, వైద్యులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం రిమ్స్ డైరెక్టర్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్, వైద్యారోగ్య శాఖ ఉన్నతాధికారులు, రిమ్స్ వైద్యులతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు.సమావేశం అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ, సోమవారం రాత్రి సుమారు 11.40 గంటల సమయంలో రిమ్స్‌లోని నవజాత శిశు వార్డులో అగ్నిప్రమాదం సంభవించిందన్నారు. ప్రాథమిక విచారణలో విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ కారణంగా ఏసీ యూనిట్‌లో మంటలు చెలరేగి, ఏసీకి సంబంధించిన ప్లాస్టిక్ భాగాలు కాలిపోవడంతో దట్టమైన పొగ వ్యాపించినట్లు అధికారులు గుర్తించారని తెలిపారు. అయితే ప్రమాదానికి ఖచ్చితమైన కారణాలు, భద్రతా ప్రమాణాల అమలులో ఏమైనా లోపాలు ఉన్నాయా అనే అంశాలపై సమగ్ర విచారణ అనంతరం పూర్తి స్పష్టత వస్తుందని చెప్పారు.

ప్రమాదం జరిగిన వెంటనే రిమ్స్ సిబ్బంది, జిల్లా యంత్రాంగం, అగ్నిమాపక, పోలీసు శాఖలు సమన్వయంతో స్పందించి, చికిత్స పొందుతున్న నవజాత శిశువులను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు తక్షణ చర్యలు చేపట్టాయని మంత్రి తెలిపారు. విద్యుత్ సరఫరాను నిలిపివేసి, ప్రభావిత చిన్నారులకు అత్యవసర వైద్య సేవలు అందించినట్లు పేర్కొన్నారు. ఈ ఘటనలో ముగ్గురు నవజాత శిశువులు మృతి చెందడం బాధాకరమని మంత్రి తెలిపారు. ప్రభావిత చిన్నారులకు మెరుగైన వైద్యం అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని, వారి ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నామని చెప్పారు. అవసరమైన చోట స్థానిక ప్రైవేట్ ఆస్పత్రుల సహకారాన్ని కూడా తీసుకున్నట్లు వెల్లడించారు.

రిమ్స్‌లో మాతా, శిశు సంరక్షణ సేవలను మరింత బలోపేతం చేసేందుకు 150 పడకల మదర్ అండ్ చైల్డ్ హెల్త్ భవనాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు మంత్రి తెలిపారు. దీనివల్ల ప్రసూతి సేవలు, తల్లుల సంరక్షణ, నవజాత శిశువులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అదనపు సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు.

ప్రస్తుతం రిమ్స్‌లో సుమారు 800 పడకలు ఉన్నాయని, అదనంగా 150 పడకల ఎం సి ఎచ్ భవనం ఏర్పాటు చేయడం ద్వారా రిమ్స్‌ను సుమారు 950 పడకల సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిగా అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు మంత్రి తెలిపారు. ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు రిమ్స్‌లో పలు కొత్త విభాగాలను ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. థలసేమియా, సికిల్‌సెల్ అనీమియా, హిమోఫీలియా వంటి వ్యాధులకు మెరుగైన వైద్యం అందించేందుకు హెమటాలజీ విభాగం, రోడ్డు ప్రమాదాలు, ఇతర అత్యవసర పరిస్థితుల్లో తక్షణ వైద్య సేవల కోసం ఎమర్జెన్సీ విభాగం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

అదేవిధంగా రిమ్స్‌లో పీజీ వైద్య విద్యార్థుల సంఖ్య, ఓపీ, ఐపీ సేవలను పెంచడంతో పాటు పీడియాట్రిక్స్, గైనకాలజీ, రేడియాలజీ తదితర విభాగాల్లో పీజీ సీట్ల పెంపునకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు.

అగ్నిప్రమాద ఘటనపై సమగ్ర విచారణ కోసం నిపుణులతో కూడిన కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ప్రమాదానికి దారితీసిన కారణాలు, భద్రతా లోపాలు, నిర్వహణలో లోపాలు, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తీసుకోవాల్సిన చర్యలను కమిటీ పరిశీలిస్తుందని చెప్పారు. రిమ్స్‌లో కింది మూడు కీలక సేఫ్టీ ఆడిట్‌లను నిర్వహించాలని ఆదేశించినట్లు మంత్రి తెలిపారు. ఎలక్ట్రికల్ సేఫ్టీ ఆడిట్, ఫైర్ సేఫ్టీ ఆడిట్, సివిల్ స్ట్రక్చర్ సేఫ్టీ ఆడిట్ నిపుణుల కమిటీ నివేదిక, సేఫ్టీ ఆడిట్‌ల ఆధారంగా రిమ్స్‌లో అవసరమైన మరమ్మతులు, అదనపు మౌలిక వసతులు, పునరుద్ధరణ పనులు, కొత్త భవనాల నిర్మాణం, అదనపు సిబ్బంది నియామకం తదితర అంశాలపై సమగ్ర అంచనాలు రూపొందించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పిస్తామని మంత్రి తెలిపారు. రిమ్స్‌లో మెయింటెనెన్స్, మానిటరింగ్, భద్రతా ప్రమాణాల అమలులో ఏమైనా లోపాలు ఉన్నాయా అనే అంశాలను అన్ని కోణాల్లో పరిశీలిస్తామని చెప్పారు. విచారణలో ఎవరి నిర్లక్ష్యం లేదా బాధ్యతారాహిత్యం బయటపడినా, నిబంధనల ప్రకారం తగిన కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

రిమ్స్‌లో మౌలిక వసతులను బలోపేతం చేయడం, అవసరమైన మానవ వనరులను సమకూర్చడం, రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం, ఆస్పత్రిలో భద్రతా ప్రమాణాలను మరింత పటిష్టం చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి తెలిపారు.

ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే పాయల్ శంకర్, వైద్యారోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టినా జడ్ చాంగ్తూ, డీఎంఏ వాణి, జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ఐటీడీఏ పీవో మంద మకరంద్, అదనపు కలెక్టర్ ఆర్.ఎస్. చిత్రు, మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష, గ్రంథాలయ చైర్మన్ మల్లెపూల నర్సయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్, డీఎంహెచ్‌వో సాధన, వైద్యులు, అధికారులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రిమ్స్ ఆస్పత్రిని సందర్శించిన రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ



**సికె.న్యూస్. ప్రతినిధి అదిలాబాద్:** సోమవారం రాత్రి ఆదిలాబాద్ రిమ్స్ ఆస్పత్రిలోని 5ఏ నవజాత శిశువుల వార్డులో జరిగిన అగ్ని ప్రమాదం నేపథ్యంలో రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ మంగళవారం రిమ్స్ ఆస్పత్రిని సందర్శించారు.అగ్ని ప్రమాదం అనంతరం చేపట్టిన సహాయక చర్యలను మంత్రి పరిశీలించారు. నవజాత శిశువుల ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. చిన్నారులకు మెరుగైన వైద్య సేవలు. అందుకే ఎప్పటికప్పుడు పర్యేక్షించాలని మెరుగైన వైద్యం అందించాలని పిల్లల పట్ల నిర్లక్ష్యం వహించకూడదని అధికారులకు వైద్య సిబ్బందిని మంత్రి.ఆదేశించారు. స్థానిక ఎమ్మెల్యే పాయల్ శంకర్, వైద్యారోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టినా, జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే అనిల్ జాదవ్ చొరవతో రూ. 3 కోట్ల 69 లక్షలతో కప్పర్ల విద్యుత్ సబ్ స్టేషన్ మంజూరు

- అనిల్ జాదవ్ ప్రతిపాదనతో మంజూరు చేస్తూ జీవో విడుదల
- తాంసి మండల రైతుల విజ్ఞప్తి మేరకు ప్రత్యేక చొరవతో సబ్ స్టేషన్ ఏర్పాటు
- వోల్టేజ్ సమస్యకు చెక్ పెట్టిన ఎమ్మెల్యే



**సికె.న్యూస్. రూలర్.అదిలాబాద్** తాంసి మండలంలోని మేజర్ గ్రామ పంచాయతీ అయిన కప్పర్లతో పాటు చుట్టుపక్కల గ్రామాలకు నిరంతరం విద్యుత్ సమస్యలు పోతేట్టడంతో కప్పర్ల గ్రామస్తులు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గారి దృష్టికి తీసుకొచ్చారు. తక్షణమే స్పందించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గారు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి కప్పర్ల గ్రామంలో కచ్చితంగా విద్యుత్ సబ్ స్టేషన్ మంజూరు చేయాలని విన్నవించారు, ఈరోజు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గారి ప్రతిపాదనకు స్పందించిన ప్రభుత్వం కప్పర్ల గ్రామంలో నూతనంగా విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి రూ. 3 కోట్ల 69 లక్షలు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. గ్రామస్తులు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గారికి కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# గణేష్ నిమజ్జనంలో పాల్గొన్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



**సికె.న్యూస్. నేరడిగొండ:** స్వగ్రామం రాజురలో ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పూజలు, నిర్వహించి అన్నదాన కార్యక్రమంలిపాల్గొని

నెరడిగొండ మండలంలోని తన స్వగ్రామం రాజురా లో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గణనాథుడికి ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈరోజు నిమజ్జనానికి సిద్ధంగా ఉన్న గణనాథుడికి ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గ్రామస్తులతో కలిసి బంజారా సాంప్రదాయ సందర్భంగా భోగ్ సమర్పించిన అనంతరం నిమజ్జన కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామస్తులు, యువకులు ఎల్లప్పుడూ కలిసికట్టుగానే పండుగలు నిర్వహించాలని సూచించారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్‌లు పంపిణీ,

- చెరుకు శ్రీనివాస్ రెడ్డి,
- దాత, అయంగల్ల సిద్ధమ్మ సత్యనారాయణ,



**సెప్టెంబర్ 22 (సీ కే న్యూస్) చెగుంట:** చందాయిపేట గ్రామంలో ప్రభుత్వ పాఠశాల, ప్రధానోపాధ్యాయురాలు ఊర్మిళ, అధ్యక్షతన,గ్రామ సర్పంచ్ తాలూకా సాయిబాబా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన,150విద్యార్థిని,విద్యార్థులకు, గ్రామ నివాసి అయ్యంగల్ల సిద్ధమ్మ సత్యనారాయణ తన సొంత నిధులతో విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్‌లను,ముఖ్య అతిథిగా విచేసిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం విజయసేన యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అయ్యంగల్ల సత్యనారాయణ ఆయన సేవా కార్యక్రమాల నిర్వాహకులను అభినందించారు.

ఈ కార్యక్రమంలో చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్,మండల జనరల్ సెక్రెటరీ,చందాయిపేట గ్రామ సర్పంచ్ మహేశ్వరి సాయిబాబా,ఉప సర్పంచ్ నగేష్ గుప్తా,జిల్లా కాంగ్రెస్ నాయకులు,వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచ్లు ఏఎంసీ డైరెక్టర్లు, మండల యూత్ నాయకులు, మండల యూత్ అధ్యక్షులు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పాఠాలు చెప్పేది లేదా సారు పొద్దస్తమానం మీ సొంత పెత్తనాలేనా?

- ఉపాధ్యాయుడు దేవరకొండ వెంకటేశ్వరరావు పై విద్యాశాఖాధికారులు చర్యలు తీసుకోవాలి
- విద్యార్థులకు పాఠాలు చెప్పకుండా నిత్యం ఫోన్ లో కాలక్షేపం చేస్తూ
- బడి వేలల్లో బయట కాలక్షేపం చేస్తున్నారంటు
- ఉపాధ్యాయునిపై ఆగ్రహం వ్యక్తం చేసిన మహదేవపురం గ్రామస్థులు, తల్లిదండ్రులు



**మధిర సెప్టెంబర్ 22(సికె న్యూస్)ప్రతినిధి.** మధిర మండలం జడ్పీహెచ్ఎస్ మహదేవపురం లో స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న దేవరకొండ వెంకటేశ్వరావు పై జిల్లా విద్యాశాఖాధికారులు తక్షణం చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు డిమాండ్ చేసారు. లక్షల్లో జీతం తీసుకుంటూ పేద విద్యార్థులకు న్యాయం చేయాల్సిన సీనియర్ ఉపాధ్యాయుడు వెంకటేశ్వరరావు ఏ రోజు కూడా సక్రమం గా పాఠాలు చెప్పడం లేదని ఏ క్లాస్ కూడా సిలబస్ పూర్తి చేయలేదని పాఠశాలకు సమయానికి కూడా రారని వచ్చినా కూడా ఎప్పుడు పడితే అప్పుడు బయటకి వెళ్తారని స్కూల్ కి వచ్చిన దగ్గర నుండి ఫోన్ లో మాట్లాడుతూ టైం పాస్ చేస్తారని సదరు ఉపాధ్యాయుని ప్రవర్తనతో విద్యార్థులకు చాలా నష్టం జరుగుతుందని తల్లిదండ్రులు వాపోతున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కూడా సదరు ఉపాధ్యాయుని విషయం లో చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని తల్లిదండ్రులు పేర్కొన్నారు.

సదరు ఉపాధ్యాయుని విషయం పై గతం లో కూడా హెచ్ఎం కి పిర్యాదు చేసినా ఫలితం లేదని అందుకే జిల్లా విద్యాశాఖాది కారులు ఇప్పటికయినా చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు ఇప్పటికైనా సదరు ఉపాధ్యాయుడు తన ప్రవర్తన మార్చుకోకపోతే భవిష్యత్తులో తీవ్ర మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేసారు.

# నాగులవంచ లో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు కు 5 కోట్ల 75లక్షల రూపాయల నిధులు మంజూరు: అంబటి

- నాగులవంచ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థినులకు ప్రోత్సాహక నగదు



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని, సెప్టెంబర్ 22 :
నాగులవంచ లో ఴఎ జఎ మల్లు భట్టివిక్రమార్క తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు కు 5 కోట్ల 75లక్షల రూపాయల నిధులు మంజూరు చేసినట్లు మత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు వెల్లడించారు. మంగళవారం నాగులవంచ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2025--26 విద్యా సంవత్సరంలో పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు ప్రోత్సాహక నగదు బహుమతి ని చీ=ఴ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాతర్లపాడు గ్రామానికి చెందిన చీ=× నల్లమోతు కిషోర్ తన అమ్మమ్మ బయ్యన తులశమ్మ జ్ఞాపకార్థం ఈ ప్రోత్సాహక నగదును ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కనపర్తి వెంకటేశ్వర్లు అధ్యక్షతన బైరు అఖిల , చిక్కు భార్గవి లకు ముఖ్య అతిథి అంబటి అందజేశారు. ఈ సందర్భంగా మత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులను ప్రోత్సహించాలన్న సంకల్పంతో ప్రోత్సాహక నగదు అందించిన నల్లమోతు కిషోర్కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు చదువుపై మరింత ఆసక్తిని కలిగిస్తాయని అంబటి చెప్పారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లోనూ ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తున్న ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను అంబటి వెంకటేశ్వరరావు అభినందించారు. పదో తరగతి ఫలితాల్లో ప్రథమ శ్రేణి లో నిలిచిన బైరు అఖిల(523 మార్కులు), ద్వితీయ శ్రేణి సాధించిన చిక్కు భార్గవి(521మార్కులు) లకు ఒక్కొక్కరికి రూ.20,000 చొప్పున పారితోషికాన్ని అంబటి అందజేసి, అభినందించారు.
లిఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ చీ=ఴ ఫౌండేషన్ బాధ్యులు బయ్యన బాబురావు, బాణాల రామకృష్ణ, గ్రామ పెద్దలు వంకాయలపాటి సత్యనారాయణ, ఆలస్యం బసవయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాయపట్నంలో సాదులూరి మరియమ్మ కు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఘన నివాళులు



**మధిర సెప్టెంబర్ 22(సికె న్యూస్)ప్రతినిధి.** మధురం మండలం రాయపట్నం గ్రామంలో సాతులూరు నాగభూషణం సతీమణి సాతులూరిమరియమ్మ సంవత్సరీకం కార్యక్రమంలో పాల్గొని మరియమ్మ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించిన మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పారుపల్లి విజయకుమార్ ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ ఆత్మ కమిటీ డైరెక్టర్ అల్లడి
గోపాలరావు మండల నాయకులు దూదేకుల జానీ, పార్శపు విజయ్ కుమార్, ఉమామహేశ్వర రావు రాయపట్నం కాంగ్రెస్ పార్టీ వివిధ నాయకులు కార్యకర్తలు పాల్గొని మరియమ్మ కు నివాళులర్పించారు.

# రిమ్స్‌లో అగ్నిప్రమాద బాధితులను పరామర్శించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

- చిన్నారుల ప్రాణాలు ప్రభుత్వ హత్యలే
- చికిత్స పొందుతున్న ఒక్కో చిన్నారికి వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 1 కోటి ఎక్స్ గ్రేషియా అందించాలి
- అగ్నిప్రమాదంలో గాయపడి సురక్ష ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారులను పరిశీలించిన ఎమ్మెల్యే
- చిన్నారుల మరణానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలి
- ప్రాణం పోయాల్సిన ఆసుపత్రిలోనే ప్రాణాలు పోతున్నాయి
- ఆసుపత్రిలో పర్యవేక్షణ కరువైంది
- 3 ఏండ్లు గడిచిన ప్రభుత్వం రిమ్స్ ఆసుపత్రికి ఒక్క రూపాయి కేటాయించలేదు
- చిన్నారుల వార్డులో అగ్నిప్రమాదం బాధాకరం



**సికె.న్యూస్. ప్రతినిధి అదిలాబాద్:** సోమవారం రాత్రి ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రిలో చోటుచేసుకున్న అగ్నిప్రమాద ఘటనలో బాధితులను బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, మాజీ మంత్రి జోగు రామన్న పరామర్శించారు. ఆసుపత్రిని సందర్శించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్ చికిత్స పొందుతున్న చిన్నారులు, వారి తల్లిదండ్రులను కలిసి ఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అగ్నిప్రమాదంలో ఇచ్చొడ కి చెందిన శిశువు మృతి చెందడం పట్ల ఎమ్మెల్యే తీవ్ర విచారం వ్యక్తం చేసి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ.. ఆదిలాబాద్ జిల్లా ప్రజలు భరోసాతో రిమ్స్ ఆసుపత్రికి వస్తారని, కానీ ప్రాణం పోయాల్సిన ఆసుపత్రిలోనే ప్రాణాలు పోతున్నాయని అన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే చిన్నారుల ప్రాణాలు పోయాయని అన్నారు. 3 ఏండ్లు గడిచిన రిమ్స్ ఆసుపత్రిని కనీసం మంత్రులు, అధికారులు సందర్శించకపోవడం సిగ్గు చేటన్నారు. రిమ్స్ ఆసుపత్రిలో కనీస సౌకర్యాలు కల్పించలేకపోతున్న ప్రభుత్వం తక్షణమే బాధితులకు క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ పార్టీ తరపున డిమాండ్ చేశారు. ప్రవేటు ఆసుపత్రిల్లో చికిత్స పొందుతున్న చిన్నారులను ఎమ్మెల్యే అనిల్ జాదవ్, జోగు రామన్న పరిశీలించారు. చిన్నారులకు మెరుగైన వైద్యం అందించాలని దానికి ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలి. బాధితుల ఆరోగ్య పరిస్థితిపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని సూచించారు. తక్షణమే ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యతారాహిత్యంగా ఉన్న అధికారులు, సిబ్బందిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మరణించిన చిన్నారులకు ఆర్థిక సహాయాన్ని అందించి కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. గాయపడి చికిత్స పొందుతున్న చిన్నారుల పూర్తి బాధ్యత ప్రభుత్వమే వహించాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా ఆసుపత్రుల్లో భద్రతా చర్యలను మరింత పటిష్టం చేయాల్సిన అవసరం ప్రభుత్వంపై ఉందని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పేర్కొన్నారు.
బాధిత కుటుంబాలకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

# బేల డయాలసిస్ సెంటర్ కు రెండు నెలల్లో నిధులు మంజూరు చేస్తా.....

- రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ....
- బాధితులకు తీరనున్న డయాలసిస్ బాధలు...
- వైద్య ఆరోగ్య శాఖ మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన సామ రూపేష్ రెడ్డి...

**సికె.న్యూస్. రూలర్. ఆదిలాబాద్:** ఎన్నో ఏళ్లుగా డయాలసిస్ తో బాధపడుతున్న ఆదిలాబాద్ జిల్లాలోని బేల మండలంలో గల డయాలసిస్ బాధితులకు ఎట్టకేలకు బాధలు తీరిపోనున్నాయి.బేల మండలంలో ఎందరో మంది డయాలసిస్ బాధితులు ఉన్నారు.అయితే వీరి వైద్యం కోసం సుదూర ప్రాంతాల నుంచి జిల్లా కేంద్రానికి రావాల్సిన క్రమంలో ఎన్నో వైయప్రయాసాలకు వచ్చి నానా అవస్థలు పడుతున్నారు.ఈ బాధను స్థానికుల ద్వారా తెలుసుకున్న యువజన కాంగ్రెస్ ఆదిలాబాద్ అసెంబ్లీ ఉపాధ్యక్షుడు సామ రూపేష్ రెడ్డి సమస్యను పరిష్కరించాలని గతంలో మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.గతంలో కలిసి సమస్యను విన్నవించగా ఎట్టకేలకు మంత్రి తో పాటు ప్రభుత్వం స్పందించింది.దీంతో వెనుకబడిన జిల్లాగా పేరొందిన ఆదిలాబాద్ జిల్లాలోని బేల మండలంలో ఉన్నటువంటి డయాలసిస్ బాధితులను దృష్టిలో ఉంచుకొని వారి వైద్య సౌకర్యం కోసం కోటి 50 లక్షల విలువచేసే అన్ని సౌకర్యాలతో బెడ్లను మంజూరు చేసింది.ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను వైద్య ఆరోగ్యశాఖ విడుదల చేసిందన్నారు.ఆ నిధులను ఇప్పటికైనా నిధులు విడుదల చేసి బాధితులకు మండల కేంద్రంలోని సరైన సౌకర్యాలు కల్పించేందుకు చూడాలని రిమ్స్ ఆస్పత్రి పరిశీలనకు వచ్చిన వైద్య ఆరోగ్యశాఖ మంత్రిని సామ రూపేష్ రెడ్డి మరోసారి కోరారు.దీనికి స్పందించిన ఆయన రెండు నెలల్లోగా అందుకు సంబంధించిన నిధులను మంజూరు చేస్తానని భరోసా ఇచ్చారు.ఇందుకు మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# విఘ్నేశ్వరుని దివ్య కృపతో మధిర ప్రజలంతా సుఖశాంతులతో సుభిక్షంగా వర్ధిల్లాలి



**మధిర సెప్టెంబర్ 22(సికె న్యూస్)ప్రతినిధి.** మధిర లో 22వ వార్డులో నిర్వహిస్తున్న శ్రీ వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పూజా కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయకుని దయతో ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండేలా వర్షాలు సమృద్ధిగా కురవాలని ప్రార్థించారు.
అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదం వడ్డించారు.
ఈ కార్యక్రమంలో మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలుపుల వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు సురం శెట్టి కిషోర్, దుంప వెంకటేశ్వర రెడ్డి, సర్పంచ్ సంపసాల రామకృష్ణ, కౌన్సిలర్లు బాణావత్ వెంకటరమణ నాయక్ ధారా నాగార్జున, పట్టణ నాయకులు సువర్ణకంటి రామకృష్ణ, యూత్ కాంగ్రెస్ నాయకులు సాలిక సురేష్, మోదుగు బాబుపాల్గొన్నారు.

# నూతన సబ్ స్టేషన్ కోసం స్థలం పరిశీలిస్తున్న



మండల తహసిల్దార్ శ్రీనివాస్
కొప్పునూరు గ్రామ సర్పంచ్ వడ్డేమాన్ బిచ్చన్న

**సి కే న్యూస్ కొల్లాపూర్ ప్రతినిధి:** చిన్నంబావి మండల పరిధిలోని కొప్పునూరు గ్రామానికి నూతన సబ్ స్టేషన్ కోసం రాష్ట్ర మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు గారికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగ బీచుపల్లి యాదవ్, సర్పంచ్ వడ్డేమాన్ బిచ్చన్న మా గ్రామంలో రైతులు కరెంటు మోటర్లు వినియోగం ఎక్కువ ఉంది గ్రామంలో కూడా కరెంటు లైన్లు ఎక్కువ కావడం వల్ల కరెంటు సమస్య ఏర్పడకుండా మా గ్రామానికి నూతన సబ్ స్టేషన్ కావాలని కోరడం జరిగింది. మంత్రివర్యులు సూచన మేరకు నేడు చిన్నంబావి తహసిల్దార్ శ్రీనివాస్ సబ్ స్టేషన్ కోసం స్వచ్ఛందంగా భూమి ఇచ్చే కొందరి వ్యక్తుల భూములను పరిశీలించడం జరిగింది. నూతన సబ్ స్టేషన్ కోసం అడుగులు పడుతున్న శుభ సందర్భంగా రాష్ట్ర మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు కొప్పునూరు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. స్థలం పరిశీలిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగా బీచూపల్లి యాదవ్, సర్పంచ్ వడ్డెమాన్ బిచ్చన్న, ఉప సర్పంచ్ అగ్గఅన్నగారి సుదర్శన్ రెడ్డి, వార్డు మెంబర్ తగరం కల్లు శ్రీను, తలారి నరసింహ, బంకుమిది చక్రధర్ రెడ్డి, కేసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కాశన్న యాదవ్, పసుల భారత్, అశోక్, రామ్, వెంకట్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్ జిల్లా ఇన్‌చార్జిగా కుర్మే మహేందర్ నియామకం

- హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపిన మేరుగు భోజన్న



**సికె.న్యూస్.బోథ్** బోథ్: తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (ౖపజజ) ఎస్సీ డిపార్ట్మెంట్, గాంధీ భవన్ హైదరాబాద్ అధికారిక ఆదేశాల మేరకు రాష్ట్రంలోని ఎస్సీ డిపార్ట్మెంట్ సంస్థాగత నిర్మాణాన్ని జిల్లా స్థాయి నుంచి గ్రామస్థాయి వరకు మరింత బలోపేతం చేసేందుకు జిల్లా ఇన్‌చార్జిలను నియమించింది.టీపీసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గారి ఆదేశాల మేరకు జిల్లా కమిటీల నుంచి గ్రామస్థాయి కమిటీల వరకు సంస్థాగత నిర్మాణాన్ని బలోపేతం చేయడం, సమావేశాలు నిర్వహించడం, పార్టీ కార్యక్రమాలను సమన్వయం చేయడం కోసం జిల్లా చైర్మన్లు, జిల్లా ఇన్‌చార్జిల నియామకాలు చేపట్టారు.ఇందులో భాగంగా జిల్లా అడ్‌హాక్ సమన్వయ కమిటీలో టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కుర్మే మహేందర్ను నిర్మల్ జిల్లా ఇన్‌చార్జిగా నియమించారు.ఈ సందర్భంగా కుర్మే మహేందర్ గారికి బోథ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మేరుగు భోజన్న హృదయపూర్వక శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. నిర్మల్ జిల్లాలో ఎస్సీ డిపార్ట్మెంట్‌ను గ్రామస్థాయి వరకు బలోపేతం చేస్తూ, పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని మరింత పటిష్టం చేయడంలో ఆయన విజయవంతంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు.
బోట్ మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ

# ఎన్ ఎస్ ఎస్ఆధ్వర్యంలో ప్రభుత్వజూనియర్ కళాశాల మధిర ఏక్ పెడ్ మాకే నామ్ 2వరోజుప్రోగ్రాం



**మధిర సెప్టెంబర్ 22(సికె న్యూస్)ప్రతినిధి:** మధిర లో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జి.శంకర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమం లో భాగంగా గౌరవ జిల్లా కలెక్టర్ ఖమ్మం ఆదేశాల మేర మేరకు ఏక్ పెడ్ మా కే నామ 2 వ రోజు కార్యక్రమం ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రిన్సిపల్ ఆధ్వర్యంలో ఏక్ పెడ్ మా కే నామ్ కార్యక్రమాన్ని రెండవ రోజు కూడా ఉత్సాహంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల ముఖ్య అతిథులుగా వనమా సూరి, సూరం శెట్టి కిషోర్, మిరియాల రమణ గుప్తా, పాల్గొని ఆవరణలో విద్యార్థులు, అధ్యాపకులు కలిసి మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపొందించడం, భావితరాలకు స్వచ్ఛమైన మరియు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ప్రిన్సిపాల్ తెలిపారు.విద్యార్థులు మొక్కలను నాటడమే కాకుండా వాటి సంరక్షణ బాధ్యతను కూడా తీసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ తమ తల్లి పేరుతో ఒక మొక్కను నాటి, దానిని సంరక్షించడం ద్వారా పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ పి ఓ బి.తౌరియా అధ్యాపకులు, సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొని మొక్కలు నాటారు.

## ఏన్కూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 'ఏక్ పేడ్ మా కే నామ్'

**120 మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు శ్రీకారం**



**సీకే న్యూస్ ఖమ్మం ప్రతినిధి ఇస్లావత్ నరసింహ ఏన్కూరు సెప్టెంబర్ 23 2026:** ఏన్కూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా 'ఏక్ పేడ్ మా కే నామ్' కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ మీటకోటి సింహాచలం ఆధ్వర్యంలో కళాశాల ప్రాంగణంలో సుమారు 120 మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు తమ తల్లిదండ్రుల పేర్లపై మొక్కలు నాటి, వాటిని తల్లిదండ్రులుగా భావించి బాధ్యతగా సంరక్షించాలని సూచించారు. మొక్కలను నాటడం మాత్రమే కాకుండా వాటి పెరుగుదలకు అవసరమైన నీరు అందిస్తూ నిరంతరం సంరక్షించినప్పుడే కార్యక్రమం సత్ఫలితాలను ఇస్తుందని పేర్కొన్నారు. కళాశాలలో ఏర్పాటు చేసిన ఈకో క్లబ్ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణపై విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకు పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈకో క్లబ్ ఏర్పాటులో హిస్టరీ లెక్చరర్ సుందర్, లైబ్రేరియన్ కవిత కీలకంగా వ్యవహరించారు.

అలాగే కళాశాల గ్రౌండ్ శుభ్రత, పరిసరాల పరిశుభ్రతకు డాక్టర్ శెట్టిపల్లి నాగేశ్వరరావు అందిస్తున్న సహకారం అభినందనీయమని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. పచ్చదనం పెంపొందించడంతో పాటు కళాశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది పాల్గొని మొక్కలు నాటారు.

# అండర్ డ్రైనేజీ పనులను ప్రారంభోత్సవం చేసిన గ్రామ సర్పంచ్

- అన్నారం గ్రామపంచాయతీ పరిధిలో కొండయ్య గడ్డ తండాలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులు
- పారిశుద్ధ్య సమస్యల పరిష్కారమే లక్ష్యం సర్పంచ్ లావణ్య రామకృష్ణ



**,షాద్ నగర్ నియోజకవర్గ కొత్తూరు సీకే న్యూస్ ప్రతినిధి, సెప్టెంబర్ 22:**రంగారెడ్డి జిల్లా ఫరక్ నగర్ మండలం అన్నారం గ్రామపంచాయతీ పరిధిలోని కొండయ్య గడ్డ తండాలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులు కొనసాగుతున్నాయి సర్పంచ్ లావణ్య రామకృష్ణ ఆధ్వర్యంలో చేపడుతున్న ఈ పనులతో తండాలో పారిశుద్ధ్య సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించనుందని స్థానికులు తెలిపారు గ్రామంలో మురుగు నీరు నిలిచిపోకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరుస్తున్నట్లు సర్పంచ్ తెలిపారు ప్రజలకు మెరుగైన పారిశుద్ధ్య వసతులు కల్పించడమే లక్ష్యంగా గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో అభివృద్ధి పనులను చేపడుతున్నామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఒగ్గుల శివశంకర్ యాదవ్,మార్కెట్ పీఏసీ డైరెక్టర్ లంకల రఘు గౌడ్, పంచాయతీ కార్యదర్శి రాఘవేందర్, వార్డు సభ్యులు,గ్రామ పెద్దలు జి. శ్రీశైలం,యాదవ్,సి.యాదయ్య పి రవి,లంకల,దేవేందర్,లంకలసక్ పి. రమేష్,ఎస్.లింగం,కె.గోపాల్ నాయక్, పి.సీతు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్యశాలకు రూ.5 వేల విలువైన సిరంజీలు అందజేత



**సీకే న్యూస్ ఖమ్మం ప్రతినిధి ఇస్లావత్ నరసింహ ఏన్కూరు సెప్టెంబర్ 23 2026:** ఏన్కూర్ ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాలలో సిరంజీల కొరత ఉందని తెలుసుకున్న ఏన్కూర్ మెడికల్ అసోసియేషన్ మండల కమిటీ మానవతా దృక్పథంతో స్పందించింది. మంగళవారం ప్రభుత్వ వైద్యశాలకు రూ.5 వేల విలువైన 2 ఎంఎల్ సిరంజీలను అందజేశారు. మెడికల్ అసోసియేషన్ మండల కమిటీ ఆధ్వర్యంలో 2 ఎంఎల్ సిరంజీలతో కూడిన 20 బాక్సులను ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ నంద్యాల బాలకృష్ణకు అందజేశారు. గత కొన్ని రోజులుగా వైద్యశాలలో సిరంజీలు అందుబాటులో లేకపోవడంతో చికిత్స కోసం వచ్చే రోగులకు వైద్యం అందించడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని గుర్తించి ఈ సహాయాన్ని అందించినట్లు అసోసియేషన్ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ నంద్యాల బాలకృష్ణ మాట్లాడుతూ.. సిరంజీల కొరత కారణంగా రోగులకు వైద్యం అందించడంలో ఇబ్బందులు ఎదురవుతున్న సమయంలో ఏన్కూర్ మెడికల్ అసోసియేషన్ స్పందించి రూ.5 వేల విలువైన సిరంజీలను అందజేయడం అభినందనీయమన్నారు. అసోసియేషన్ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు, అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికల్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు గుడ్ల వెంకటేశ్వరరావు, సీనియర్ ఆర్ఎంపీ డాక్టర్ కోపెల రామారావు, కమిటీ సభ్యులు పాలెపు పాపారావు, షేక్ హుస్సేన్ ఉద్దీన్, బి. మోహన్, షేక్ పెంటు సాహెబ్, ఆర్. శివ, సీనియర్ ప్రాక్టీషనర్ భస్మాంగి నాగేశ్వరరావు, శ్రీనివాసరావు, వైద్య సిబ్బంది ల్యాబ్ టెక్నీషియన్ ఉప్పెర్ల వెంకటరమణ, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులతో కలిసి అల్పాహారం చేసిన సర్పంచ్.చాపలమడుగు వీరబాబు

**పాఠశాలలో మొక్కలు నాటి యూనిఫామ్‌లు పంపిణీ. చేసిన సర్పంచ్ వీరబాబు**



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** తిరుమలాపురం ప్రాథమికోన్నత పాఠశాలను గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు మంగళవారం ఉదయం సందర్శించారు. పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న అల్పాహారం నాణ్యత, రుచిని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి అల్పాహారం చేస్తూ వారితో మమేకమయ్యారు.

ఈ సందర్భంగా సర్పంచ్ వీరబాబు మాట్లాడుతూ.. విద్యార్థులు చిన్ననాటి నుంచే ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లతో పాటు క్రమశిక్షణను అలవర్చుకోవాలని సూచించారు. ప్రభుత్వం పాఠశాలల్లో అందిస్తున్న పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకుని బాగా చదువుకోవాలని ఆకాంక్షించారు. విద్యార్థులు విద్యలో రాణించి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు.

**మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణపై అవగాహన.**

పాఠశాల ఆవరణలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థి చాపలమడుగు రేవంత్ చేతుల మీదుగా మొక్కలు నాటించారు. పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో మొక్కల పెంపకం ఎంతో కీలకమని సర్పంచ్ తెలిపారు. ప్రతి విద్యార్థి ఒక మొక్కను నాటి, దానిని బాధ్యతగా సంరక్షించాలని సూచించారు.

విద్యార్థులకు యూనిఫామ్ పంపిణీ.అనంతరం పాఠశాల విద్యార్థులకు యూనిఫామ్‌లను పంపిణీ చేశారు. సర్పంచ్ చాపలమడుగు వీరబాబు, ఉప సర్పంచ్ గోగుల నాగమణి, గోగుల నరసింహారావు, ప్రధానోపాధ్యాయురాలు స్వాతి, ఇందిరమ్మ డెయిరీ సీసీ కనకపుడి వెంకటేశ్వర్లు, గ్రామ దీపిక బెజవాడ సావిత్రి తదితరుల చేతుల మీదుగా విద్యార్థులకు యూనిఫామ్‌లు అందజేశారు. పాఠశాల అభివృద్ధి, విద్యార్థులకు అవసరమైన సౌకర్యాల కల్పనకు గ్రామపంచాయతీ తరఫున సహకారం అందిస్తామని సర్పంచ్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో లక్ష్మీకాంత్ అయ్యగారు, బండి వెంకమ్మ, బెల్లంకొండ పుల్లయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పిడుగుపాటుకు గుర్రై మృతి చెందిన యువకుడి కుటుంబాన్ని పరామర్శించిన



గద్వాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మరియు తెలంగాణ రాష్ట్ర గొర్రెలు మరియు మేకల సహకార అభివృద్ధి సంస్థ చైర్మన్ శ్రీమతి సరితా తిరుపతయ్య

**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల** కేటి దొడ్డి మండలం, యర్సందొడ్డి గ్రామానికి చెందిన కురువ మల్లేష్ (18), తండ్రి వెంకటప్ప నిన్న సాయంత్రం పిడుగుపాటుకు గుర్రై మృతి చెందాడు. ఈ విషాద సంఘటన తెలుసుకున్న వెంటనే గద్వాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మరియు సరితా తిరుపతయ్య స్పందించి గద్వాల్ ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకున్నారు. మృతదేహాన్ని సందర్శించి, మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, జిల్లా నాయకులు, మండల, టౌన్, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో మానవ అక్రమ రవాణా భగ్నం

- నేపాల్ నుంచి రైలు లో 14 ఏళ్ల బాలికను అక్రమంగా తరలిస్తుండగా పట్టివేత
- ఇద్దరు మహిళలపై మానవ అక్రమ రవాణా కేసు..
- కలెక్టర్ సమక్షంలో కుటుంబానికి అప్పగింత




**సీకే న్యూస్ ఖమ్మం ప్రతినిధి ఇస్లావత్ నరసింహ ఖమ్మం సెప్టెంబర్ 22 2026:** నేపాల్ నుంచి అక్రమంగా భారత్‌కు తీసుకొచ్చి రైలులో కేరళకు తరలిస్తున్న 14 ఏళ్ల బాలికను ఖమ్మం జిల్లాలో అధికారులు, స్వచ్ఛంద సంస్థల సమన్వయంతో రక్షించారు. బాలికను అక్రమంగా తరలిస్తున్న ఇద్దరు మహిళలను కూడా అదుపులోకి తీసుకుని, వారిపై ప్రభుత్వ రైల్వే పోలీసులు మానవ అక్రమ రవాణా చట్టం కింద కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.

వివరాల్లోకి వెళితే.. ఈ నెల 11న అసోసియేషన్ ఫర్ వాలంటరీ యాక్షన్ (ఏ వి ఏ), ఢిల్లీ నుంచి వచ్చిన సమాచారంతో నేపాల్‌కు చెందిన 14 ఏళ్ల మైనర్ బాలికను ఇద్దరు మహిళలు అక్రమంగా భారత్‌కు తీసుకొచ్చి రప్తిసాగర్ ఎక్స్‌ప్రెస్‌లో కేరళలోని కొల్లం వైపు తీసుకెళ్తున్నట్లు స్థానిక ఏఐడీ సంస్థకు సమాచారం అందింది. వెంటనే ఏఐడీ ప్రతినిధులు మహిళా, శిశు సంక్షేమ శాఖతో పాటు జిల్లా బాలల పరిరక్షణ విభాగం అధికారులకు సమాచారం అందించారు.

అధికారులు తక్షణమే స్పందించి రైల్వే చైల్డ్ హెల్ప్‌డెస్క్, జీఆర్‌పీ, ఆర్‌పీఎఫ్ సిబ్బందికి సమాచారం అందించారు. అన్ని విభాగాల సమన్వయంతో బాలికను, ఆమెతో ఉన్న ఇద్దరు మహిళలను రక్షించారు. అనంతరం బాలికను చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఖమ్మం ఎదుట హాజరుపరచగా, కమిటీ ఆదేశాల మేరకు బాలల సదనంలో సంరక్షణలో ఉంచారు.

**కుటుంబ నేపథ్యంపై విచారణ**

బాలిక కుటుంబ పరిస్థితులు, నేపథ్య వివరాలను సమర్పించాలని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఆదేశించింది. దీంతో నేపాల్‌కు చెందిన మైటీ నేపాల్ స్వచ్ఛంద సంస్థ బాలిక కుటుంబ నేపథ్యంపై వివరాలను సేకరించి నివేదిక అందించింది. బాలిక తల్లిదండ్రులు ఇద్దరూ దృష్టిలోపం ఉన్నవారు కావడంతో ఖమ్మం రావడం సాధ్యం కాలేదు.

నేపాల్ ఎంబసీ అనుమతితో మైటీ నేపాల్ సంస్థ ప్రతినిధి ఈ నెల 21న ఖమ్మం చేరుకుని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఎదుట హాజరై బాలికకు సంబంధించిన ఆధారాలు, పత్రాలను సమర్పించారు. వాటిని పరిశీలించిన అనంతరం కమిటీ బాలికను కుటుంబ సభ్యులకు అప్పగించే ప్రక్రియను పూర్తి చేసింది.

**రూ.20 వేల ఆర్థిక సాయం**

మానవ అక్రమ రవాణాకు గురైన బాధితులకు అందించే రూ.20 వేల ఆర్థిక సహాయాన్ని జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్ బాలికకు అందజేశారు. ఈ మొత్తాన్ని బాలిక పునరావాసానికి, కుటుంబంతో తిరిగి మమేకం కావడానికి వినియోగించాలని సూచించారు. బాలికను కుటుంబ సభ్యులు చక్కగా సంరక్షిస్తూ భవిష్యత్తులో ప్రయోజకురాలిగా తీర్చిదిద్దాలని కలెక్టర్ సూచించారు. బాలికను అప్పగించే ప్రక్రియ మొత్తాన్ని జిల్లా బాలల పరిరక్షణ అధికారిణి విష్ణువందన సమన్వయం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిణి ప్రమీల, జిల్లా బాలల పరిరక్షణ అధికారిణి విష్ణువందన, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు లింగయ్య, లక్ష్మణ్, ఏఐడీ సంస్థ డైరెక్టర్ పీఎస్ఎస్ హరి ప్రసాదరావు, మైటీ నేపాల్ సంస్థ ప్రతినిధి మహేశ్వరి, బాలల సదనం సూపరింటెండెంట్ నవ్య, లీగల్ ప్రొబేషనరీ ఆఫీసర్ శ్రీలక్ష్మి, ఏఐడీ జిల్లా కోఆర్డినేటర్లు కే. శ్రీనివాస్, రాజేష్, అసోసియేషన్ ఫర్ వాలంటరీ యాక్షన్ కోఆర్డినేటర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కోర్ట్ లో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం పొందిన బైరు నవీన్



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**నాగులవంచ కు చెందిన బైరు నవీన్ మధిర అడిసినల్ జూనియర్ సివిల్ కోర్ట్ లో జూనియర్ అసిస్టెంట్ గా నియామకపు ఉత్తర్వులు అందాయి. కోర్ట్ లో జూనియర్ అసిస్టెంట్ గా ఉత్తర్వులు పొందిన బైరు నవీన్ ను పలువురు గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

# అన్నదానం మహాదానం.. సనాతన ధర్మం చూపిన ఆహార మహత్యం

- ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి
- మొదల్లగూడ,మజీద్ మామిడిపల్లిలో అన్నదాన,పూజా కార్యక్రమాలో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



**షాద్నగర్ నియోజకవర్గం నందిగామా సీకే న్యూస్ ప్రతినిధి సెప్టెంబర్ 22 :** రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం నందిగామ మండలం పరిధిలో వివిధ గణపతి మండపాలలో ప్రత్యేక పూజలు పాల్గొన్న మహబూబ్నగర్ ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపం అని సనాతన ధర్మం చెప్తుందని జీవుల మనుగడకు ఆహారమే ఆధారం. అందరికీ సరిపడా ఆహారం ఉన్నప్పటికీ,అది ప్రతి ఒక్కరి కంచం వరకు చేరని పరిస్థితి ఉందిని అందుకే ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం అన్నిటికంటే గొప్ప దానంగా భావించారు మన పూర్వీకులు అని ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి అన్నారు. నందిగామ మండలంలోని మొదల్లగూడ, మజీద్ మామిడిపల్లిలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి హాజరై మండపంలో ప్రత్యేక పూజలు చేసి పలు అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ..అన్ని దానాల కన్నా అన్నదానం ఎంతో గొప్పదని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మొదల్లగూడ సర్పంచ్ పెండ్యాల అరుణ రాజు, వీర్లపల్లి సర్పంచ్ చిందం పాండు, మాజీ ఎంపిటిసి కాట్న రవీందర్ మాజీ సర్పంచ్లు సుధాకర్ గౌడ్,జెకే నరసింహులు,మొదల్లగుడ ఉప సర్పంచ్ విక్రమ్ రెడ్డి,వార్డ్ మెంబర్లు బీఆర్ఎస్ నాయకులు ప్రతాప్ రెడ్డి,మొయినుద్దీన్,రామచంద్రయ్య,రమేష్ గౌడ్,అబ్బాస్,కోరే రాజు,ఆంజనేయులు గౌడ్,జంగయ్య,అంజయ్య,దివిటి నర్సిమా,చీకుర్తి శ్రీనివాస్,మురళి తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలతోనే మానవాళికి మేలు

**పచ్చదనమే ప్రగతికి బాట**
**విద్యార్థుల్లో పర్యావరణ స్ఫూర్తి**
**మొక్కల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత : తహసీల్దార్ శేషగిరిరావు**



**సీకే న్యూస్ ఖమ్మం ప్రతినిధి ఇస్లావత్ నరసింహ ఏన్కూరు సెప్టెంబర్ 23 2026:** పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఏన్కూరు మండలంలోని మూలపోచారం ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తహసీల్దార్ సిహెచ్. శేషగిరిరావు మొక్కను నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. విద్యార్థి దశ నుంచే మొక్కల సంరక్షణపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. మొక్కలు నాటడంతో పాటు వాటిని క్రమం తప్పకుండా సంరక్షించినప్పుడే కార్యక్రమానికి సార్థకత చేకూరుతుందని తెలిపారు. పచ్చని చెట్లు స్వచ్ఛమైన గాలితో పాటు ఆరోగ్యకరమైన వాతావరణానికి ఎంతో అవసరమని పేర్కొన్నారు.
పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి. నాగరాజు మాట్లాడుతూ విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణపై బాధ్యతను పెంపొందించేందుకు మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. నాటిన ప్రతి మొక్కను విద్యార్థులు దత్తత తీసుకుని సంరక్షించేలా చర్యలు చేపట్టాలని సూచించారు.
డిప్యూటీ వార్డెన్ డీఎస్. నాగేశ్వరరావు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో విద్యార్థుల పాత్ర కీలకమన్నారు. ప్రతి విద్యార్థి కనీసం ఒక మొక్కను నాటి, దానిని సొంత మొక్కగా భావించి సంరక్షించాలని సూచించారు. నేడు నాటిన ప్రతి మొక్క భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన సంపదగా మారుతుందని తెలిపారు.అనంతరం విద్యార్థులు మొక్కలను సంరక్షిస్తామని ప్రతిజ్ఞ చేశారు. "ఒక్క మొక్క నాటడం కాదు.. ఒక తరానికి ఆరోగ్యకరమైన భవిష్యత్తును అందించడం మా కర్తవ్యం" అంటూ ప్రతిన పూనారు.
కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం. చంద్రరావు, బి. రవి, బి. సింగ్య, బి. శోభన్ నాయక్, పాయం శ్రీనివాస్, వి. రమేష్, డి. వెంకటరమణ, బి. శారదాబాయి, డి. ఉషశ్రీ, బి. కపూర్య, కళ్యాణి, పద్మతో పాటు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## బొడ్రాయి సెంటర్‌లో వినాయక చవితి వేడుకలు

**వినాయకుడి సేవలో అన్న ప్రసాదం ప్రారంభించిన ఎంపీడీవో భాగ్యశ్రీ**



**సీకే న్యూస్ ఖమ్మం ప్రతినిధి ఇస్లావత్ నరసింహ ఏన్కూరు సెప్టెంబర్ 23 2026:** మండల కేంద్రంలోని బొడ్రాయి సెంటర్‌లో వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో పల్లి భాగ్యశ్రీ, మాజీ ఎంపీటీసీ మేడ ధర్మారావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారు కమిటీ సభ్యులతో కలిసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.
అనంతరం భక్తులకు స్వయంగా అన్నప్రసాదాన్ని వడ్డించారు. వినాయకుడి దర్శనం కోసం వచ్చిన భక్తులు, స్థానికులు పెద్ద సంఖ్యలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. వినాయక చవితి సందర్భంగా అన్నదానం నిర్వహించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు, భక్తులు, స్థానికులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు...



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**ఖమ్మం జిల్లా కలెక్టర్ రేట్ లో తెలంగాణ ఎస్సీ ఎస్టీ చైర్మన్ బక్కి వెంకటయ్య ని ఎమ్మార్పీఎస్ నాయకులు కలిసిన వినతిపత్రం సమర్పించారు ..
1 )ఎస్సీ ఎస్టీల బ్యాక్ లాక్ పోస్టులను భర్తీ చెయ్యాలి
2) ఎస్సీ ఎస్టీ కేసు బాధితులకు పరిహారం అందేలా చూడాలి
3) ప్రతి గ్రామంలో పౌర హక్కులు గురించి సమావేశంలో ఏర్పాటు చేయాలి.
4) ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు అమలు అయ్యేలా చూడాలి
ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు చిర్రా ఉపేందర్ , పగిడిపల్లి రవీందర్ , గుండ్ల రాంబాబు, చాట్ల రాజేష్ దిలీప్ , ఏర్పుల హరికృష్ణ , పాల్గొన్నారు

## అన్నదానంతో ఆత్మీయత.. సమాజంలో సేవా స్ఫూర్తికి ప్రతీక



- **బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్**
- **ఇప్పలపల్లిలో గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన రవీందర్ యాదవ్**

**షాద్నగర్ నియోజకవర్గం సి కె న్యూస్ ప్రతినిధి సెప్టెంబర్ 22:** రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం కేశంపేట మండలం ఇప్పలపల్లి గ్రామంలో వినాయక ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్ సందర్శించారు. ఈ సందర్భంగా గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించారు. అనంతరం మండపం వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు స్వయంగా అన్నప్రసాదాన్ని అందించారు. వినాయక ఉత్సవాలు భక్తితో పాటు సేవా స్ఫూర్తిని పెంపొందించేలా నిర్వహించడం అభినందనీయమని రవీందర్ యాదవ్ అన్నారు. గ్రామ ప్రజలు, యువత కలిసి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మంజుల జంగయ్య, మాజీ వైస్ ఎంపీపీ పర్వత్ రెడ్డి, సర్పంచ్ రమేష్ యాదవ్, మాజీ సర్పంచులు శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మీనారాయణ, శ్రవణ్ పట్వారీ, తిర్మల్ రెడ్డి శ్రీనివాస్, కౌన్సిలర్ మహమ్మద్ ఎజాజ్ (అడ్డు), ఉప సర్పంచ్ సహదేవ్, నాయకులు భిక్షపతి, సురేష్, యాదయ్య, నవీన్, శ్రీను, ప్రకాష్, ప్రశాంత్, తోట శ్రీశైలం, జమాల్ ఖాన్, ప్రేమ్ కుమార్ గౌడ్, దశరథ్, మాధవ్, తకృఫ్, రాజు, అశోక్, పవన్ సింగ్, కందాడ యాదయ్య, గోపి రాము, సురేష్, సంజు నాయక్, శ్రీరామ్, రాజేష్, లచ్చి రామ్ తదితరులు, గ్రామస్థులు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఉన్నత పాఠశాల, అంగన్వాడీ కేంద్రం, తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన :: జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్.



**సెప్టెంబర్ 22 సికె న్యూస్ మహబూబాబాద్ జిల్లా (పతినిధి: దుర్గం మురళి** :మంగళవారం మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండల కేంద్రంలో జిల్లా కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు, ప్రాథమిక ఉన్నత పాఠశాలలో జరుగుతున్న రెండు కాంప్లెక్స్ మీటింగులో పాల్గొన్నానీ విద్యార్థిని, విద్యార్థుల విద్యా సామర్థ్యాలను ప్రతి సబ్జెక్టు పై పట్టు సాధించే విధంగా తరగతులను నిర్వహించాలని, ఇంగ్లీష్ భాష పై ప్రావీణ్యం వచ్చే విధంగా వారికి శిక్షణ ఇవ్వాలని, ప్రతి విద్యార్థిని గమనిస్తూ ఉంటూ అందరికీ డిజిటల్, ఎఫ్ ఎల్ ఎన్, తరగతుల ద్వారా అత్యుత్తమ బోధనలు అందించాలని కాంప్లెక్స్ సమావేశంలో పాల్గొన్న (34) ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు సూచించారు, ప్రతి పాఠశాలలో పిల్లలకు హెల్త్, ఎడ్యుకేషన్ ,న్యూట్రిషన్ ,సానిటేషన్ లపై అవగాహన కల్పించాలని, షెడ్యూల్ ప్రకారం వైద్య పరీక్షలు నిర్వహించాలని, ఆరోగ్య మానసిక స్థితిగతులను గమనిస్తూ ఉండాలని తెలిపారు, పిల్లలకు అందిస్తున్న సౌకర్యాలు విద్య బోధనలపై వివరంగా ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు.
అనంతరం అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి సెప్టెంబర్ 9 నుండి అక్టోబర్ 8 వరకు జరుగుతున్న పోషణ అభియాన్ మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మన అంగన్వాడీ – మన బాధ్యత కార్యక్రమంలో పాల్గొన్నారు, ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రాల ద్వారా ఆహారం వైవిధ్యం ముఖ్యంగా ప్రోటీన్ అధికంగా ఉండే ఆహార పదార్థాల వినియోగంపై అవగాహన నిర్వహించారు, జిల్లా స్థాయి, ప్రాజెక్టు స్థాయి, గ్రామం/ వార్డ్ లలో ప్రతి అంగన్వాడీ కేంద్రంలో ఈ కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు,
ఇందులో భాగంగా ఈరోజు (ఫీడింగ్ ప్రాక్టీస్ డే ) నిర్వహించి, గ్రామస్తులతో స్థానికంగా లభించే ఆహార పదార్థాలతో రుచికరమైన ఆరోగ్యకరమైన వంటకాలు తయారు చేయించడం జరిగిందని, అంగన్వాడి ఆయాలు, కార్యకర్తలు, సూపర్వైజర్స్, ప్రాజెక్ట్ అధికారులు సిడిపివోలు, అందరూ గ్రామస్థాయిలో అంగన్వాడీలలో నిర్వహించే ప్రతి కార్యక్రమాన్ని షెడ్యూల్ ప్రకారంగా నిర్వహించి పిల్లలకు, గర్భిణీలకు , బాలింతలు,ఆడవారికి ప్రభుత్వం నుండి అందిస్తున్న సౌకర్యాలను కచ్చితంగా అందజేసే విధంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు.
తాహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి కార్యాలయంలో కొనసాగుతున్న ప్రజాసేవలపై వివరాలను అడిగి తెలుసుకున్నారు, వివిధ సర్టిఫికెట్లకు సంబంధించి జాప్యం చేయకుండా ప్రభుత్వ నిబంధనల ప్రకారం వెంట వెంటనే జారీ చేయాలని, మండల స్థాయిలో వచ్చిన ప్రజావాణి దరఖాస్తులలో రెవిన్యూ సదస్సులు, సాదా బైనామా తదితర దరఖాస్తులను పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో సంబంధిత విభాగానికి సిఫారసు చేసి దరఖాస్తుదారునికి సమాచారం అందించాలని తెలిపారు, ఎస్ ఐ ఆర్, ప్రక్రియను నోటీసులు అందుకున్న వారి గ్రీవెన్స్ లను సంబంధిత ధ్రువీకరణ పత్రాలతో ఓటు ను మ్యాపింగ్ చేయాలని, ఇప్పటివరకు రెస్పాండ్ గాని ఓటరు ను స్వయంగా కలిసి ఓటు ప్రాముఖ్యత గురించి వివరించాలని తెలిపారు ఈ పర్యటనలో కలెక్టర్ వెంట ఇన్చార్జి డిఈఓ మందుల శ్రీరాములు, ఇంచార్జ్ వెల్ఫేర్ అధికారిని శిరీష, తహసిల్దార్ రాజు, ఎంపీడీవో అనురాధ, మండల విద్యాశాఖ అధికారి లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ లో అరుదైన రికార్డ్ సృష్టించిన యశోద హాస్పిటల్

- **యశోద హైటెక్ సిటీ అరుదైన రికార్డు: 425 కిడ్నీ మార్పిడిలు విజయవంతం**
- **బ్లడ్ గ్రూప్ వేరైనా మార్పిడి సాధ్యమేనని నిరూపించిన వైద్య బృందం - 60 ఏళ్లు పైబడిన వారిలోనూ సక్సెస్**



**షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు సి కె న్యూస్ ప్రతినిధి సెప్టెంబర్ 22:** హైదరాబాద్‌లోని ప్రముఖ యశోద హాస్పిటల్స్, హైటెక్ సిటీ యూనిట్ కిడ్నీ చికిత్స విభాగంలో అరుదైన మైలురాయిని అధిగమించింది. ప్రముఖ నెఫ్రాలజిస్ట్ డాక్టర్ రాజశేఖర చక్రవర్తి మరియు వారి బృందం ఇప్పటివరకు ఏకంగా 425 కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సలను అత్యంత విజయవంతంగా నిర్వహించి, వందలాది కుటుంబాల్లో వెలుగులు నింపారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వైద్య నిపుణులు కిడ్నీ మార్పిడిలో తాము సాధించిన విప్లవాత్మక పురోగతిని వివరించారు. సాధారణంగా కిడ్నీ మార్పిడికి రక్త గ్రూపులు కలవడం ప్రధానం అయితే, యశోద హాస్పిటల్స్ బృందం సంప్రదాయ పద్ధతికి భిన్నంగా బ్లడ్ గ్రూప్ వేరుగా ఉన్న రోగులకు కూడా (ూదీా–×అషెశీఎజూఫఅఎశ్రీవ ుతీఖఅంజూశ్రీఖత్) అత్యంత క్లిష్టమైన కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సలను విజయవంతంగా నిర్వహించింది. ఈ విధంగా మార్పిడి చేయించుకున్న రోగులందరూ ప్రస్తుతం పూర్తి ఆరోగ్యంతో, ఆనందకరమైన జీవితాన్ని గడుపుతుండటం విశేషం.వయస్సు అడ్డంకి కాదని నిరూపణ.కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సల విషయంలో వయస్సు ఒక అడ్డంకి కాదని యశోద వైద్యులు మరోసారి నిరూపించారు. 60 ఏళ్లు పైబడిన వృద్ధులలో కూడా అత్యంత అధునాతన పద్ధతులతో కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సలను విజయవంతంగా పూర్తి చేసి, వారి ఆయుష్షును పెంచడంలో కీలక పాత్ర పోషించారు. అత్యంత క్లిష్టమైన పరిస్థితుల్లో కూడా అత్యాధునిక సాంకేతికతను ఉపయోగించి ఈ మైలురాయిని చేరుకోవడం పట్ల వైద్య బృందం హర్షం వ్యక్తం చేసింది.ఈ సందర్భంగా డాక్టర్ మురళి నాథ్ మాట్లాడుతూ..కిడ్నీ వైఫల్యంతో బాధపడే రోగులకు డయాలసిస్ అనేది కేవలం తాత్కాలిక ఉపశమనం మాత్రమే. కానీ, కిడ్నీ మార్పిడి వల్ల రోగుల జీవన ప్రమాణాలు గణనీయంగా,మెరుగుపడతాయి. మా బృందం సాధించిన ఈ 425 ట్రాన్స్‌ప్లాంట్లు కేవలం సంఖ్య మాత్రమే కాదు, 425 కుటుంబాల్లో నిండిన వెలుగులు. రక్త గ్రూపులు వేరైనా కిడ్నీ మార్పిడి సాధ్యమే అన్న అవగాహన ప్రజల్లో పెరగాలి," అని పేర్కొన్నారు.
ప్రస్తుతం యశోద హాస్పిటల్స్ హైటెక్ సిటీ యూనిట్, అత్యాధునిక మౌలిక సదుపాయాలు మరియు అనుభవజ్ఞులైన వైద్య బృందంతో కిడ్నీ సంబంధిత వ్యాధులకు అంతర్జాతీయ స్థాయి చికిత్సలను అందిస్తూ, దేశంలోనే అత్యుత్తమ ట్రాన్స్‌ప్లాంట్ సెంటర్‌గా ఎదుగుతోందని తెలిపారు.

## ఆరు నెలల పాపతో తల్లి అదృశ్యం !

**కొత్తూరులో కలకలం ఆచూకీ కోసం పోలీసుల గాలింపు**



**షాద్ నగర్ నియోజకవర్గ కొత్తూర్ సికె న్యూస్ ప్రతినిధి,సెప్టెంబర్ 22:** కొత్తూరు మండలం శేరిగూడ గ్రామానికి చెందిన దండు మాధవి (23) తన ఆరు నెలల చిన్నారి శైలజతో కలిసి అదృశ్యమైన ఘటన స్థానికంగా కలకలం రేపింది తల్లి చిన్నారి ఆచూకీ కోసం కొత్తూరు పోలీసులు గాలింపు చేపట్టారు కొత్తూరు సీఐ నాగార్జున రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం దండు మాధవి తన భర్త దండు బాలరాజ్ రోజువారీ కూలీ పనులకు వెళ్లిన సమయంలో చిన్నారి శైలజను వెంట తీసుకుని గ్రామంలో కొత్తూరు పట్టణంలోని ఇళ్ల వద్దకు వెళ్లి అన్నం డబ్బులు అడుక్కుని తిరిగి ఇంటికి వచ్చేది ఈ క్రమంలో సెప్టెంబర్ 18న ఉదయం 9 గంటల సమయంలో ఆరు నెలల పాపను వెంట తీసుకుని ఇంటి నుంచి బయటకు వెళ్లిన మాధవి తిరిగి ఇంటికి రాలేదు సాయంత్రం వరకు ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు బంధువులు పరిసర ప్రాంతాల్లో వెతికినా ఎలాంటి ఆచూకీ లభించలేదు దీంతో మాధవి భర్త సెప్టెంబర్ 20న కొత్తూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

**ఆచూకీ తెలిసిన వారు సమాచారం ఇవ్వాలి**

తల్లి దండు మాధవి ఆరు నెలల చిన్నారి శైలజ ఎక్కడైనా కనిపించినా వారి ఆచూకీ గురించి సమాచారం తెలిసినా వెంటనే కొత్తూరు పోలీసులకు సమాచారం అందించాలని పోలీసులు కోరారు.
సబ్–ఇన్‌స్పెక్టర్, కొత్తూరు పోలీస్ స్టేషన్:
8712568383, 8712680427
ఇన్‌స్పెక్టర్, కొత్తూరు పోలీస్ స్టేషన్:
8712680426

## ఎల్ ఎస్ ఎన్ కంపెనీ యాజమాన్యం పై డ్రైవర్ కార్మికులు పోలీస్ లకు పిర్యాదు చేశారు.



**సి కె న్యూస్ ప్రతినిధి ఇల్లందు.**ఎల్ ఎస్ ఎన్ కంపెనీ యాజమాన్యంపై కార్మికులు రెండు నెలల జీతం అలాగే 15 నెలల పిఎఫ్ ఈనెల 20 కి ఇస్తానని కంపెనీ యజమాన్యం చెప్పి ఇవ్వకపోవడంతో కార్మికులు అందరూ కలిసి ఎల్ ఎస్ ఎన్ కంపెనీ ఏజమాన్యం పై టేకులపల్లి పోలీస్ స్టేషన్ లో అలాగే బోడు పోలీస్ స్టేషన్ లో ఇల్లందు డిఎస్పి ఆఫీసులో కంప్లైంట్ ఇవ్వడం జరిగింది సరేనా సకాలంలో జీతాలు అందక ఎల్ ఎస్ ఎన్ కంపెనీ డ్రైవర్ కార్మికులు కుటుంబ సభ్యులు ఇబ్బందులు పడుతున్నారు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని ఎల్ ఎస్ ఎన్ యాజమాన్యం ద్వారా త్వరగా జీతాలు ఇప్పించగలరని వారికి వినతి పత్రం అందజేశారు.

## ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాసరావును కలిసి లబ్ధిదారులకు సకాలంలో నిధులు అందించాలని విజ్ఞప్తి.



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.చింతకాని మండల పరిధిలో దళిత బంధు పథకం కింద మంజూరైన యూనిట్లకు సంబంధించిన పెండింగ్ సమస్యలను తక్షణమే పరిష్కరించి, అర్హులైన లబ్ధిదారులకు నిధులు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ తిరుమలాపురం గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు ఆధ్వర్యంలో పలువురు నాయకులు ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాసరావును మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాసరావును శాలువాతో ఘనంగా సత్కరించి, చింతకాని మండలంలోని దళిత బంధు లబ్ధిదారులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.చింతకాని మండలంలో దళిత బంధు పథకం కింద ఇప్పటికే యూనిట్లు మంజూరైనప్పటికీ, కొంతమంది లబ్ధిదారుల యూనిట్లు హోల్డ్‌లో ఉండటం, మరికొందరికి మంజూరైన మొత్తంలో కొంత నిధులు మాత్రమే విడుదలై మిగిలిన మొత్తం పెండింగ్‌లో ఉండటం వంటి సమస్యలు ఉన్నాయని తెలిపారు.దీంతో లబ్ధిదారులు తమ యూనిట్లను పూర్తి చేసుకోవడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఆర్థికంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడుతోందని పేర్కొన్నారు. కాబట్టి హోల్డ్‌లో ఉన్న యూనిట్లపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, సమస్యలను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని కోరారు.దళిత బంధు పథకం ద్వారా మంజూరైన నిధులు లబ్ధిదారులకు పూర్తిస్థాయిలో అందితేనే వారు స్వయం ఉపాధి యూనిట్లను ఏర్పాటు చేసుకుని ఆర్థికంగా ఎదిగే అవకాశం ఉంటుందని నాయకులు తెలిపారు. మండలంలోని అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి పథకం ద్వారా పూర్తి ప్రయోజనం అందేలా చర్యలు తీసుకోవాలని ఎస్సీ కార్పొరేషన్ ఈడీని కోరారు.హోల్డ్‌లో ఉన్న నిధులను పరిశీలించి విడుదల చేయడంతో పాటు, సగం నిధులు మాత్రమే అందిన లబ్ధిదారులకు మిగిలిన నిధులను కూడా సకాలంలో చెల్లించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఈ సందర్భంగా సమస్యలను సానుకూలంగా పరిశీలించి, సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాసరావు హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో తిరుమలాపురం గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు, పాతర్లపాడు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ మండల నాయకులు ఐతం ఆదినారాయణ, సీతంపేట అంబేద్కర్ సంస్థ నిర్వాహకులు అంబేద్కర్ నాగరాజు, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు రవీంద్రబాబు, నాగేంద్రబాబు, రాంబాబు గుండాల, తదితరులు పాల్గొన్నారు.

## చందాయిపేట గ్రామానికి నిదర్శనం అయయం గల్ల సిద్ధమ్మ సత్యనారాయణ,

చెరుకు శ్రీనివాస్ రెడ్డి, ప్రశంసలు



సెప్టెంబర్ 22 (సీ కే న్యూస్) చేగుంట:మెదక్ జిల్లా చేగుంట – చందాయిపేటలో సేవకి నిలువెత్తు నిదర్శనం సిద్ధమ్మ సత్యనారాయణ దంపతులుచెరుకు శ్రీనివాస్ రెడ్డి ప్రశంసలు నా తండ్రి కీర్తిశేషులు చెరుకు ముత్యం రెడ్డి స్ఫూర్తితో సేవా బాటమెదక్ జిల్లా చేగుంట మండలం, చందాయిపేట గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్పోర్ట్స్ దుస్తులు మరియు అన్నదాన కార్యక్రమం నిర్వహించిన ఆయంగల సిద్ధమ్మ సత్యనారాయణ వారి సేవలను పలువురు కొనియాడుతున్నారు.

ఈ సందర్భంగా చెరుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ:

ఆయంగల సిద్ధమ్మ సత్యనారాయణ సేవలు మరువలేనివి. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు వారి సొంత ఖర్చుతో స్పోర్ట్స్ దుస్తులు ఇవ్వడం, అన్నదానం చేయడం మంచి పరిమాణం, నిజంగా గొప్ప మనసు ఉన్న వ్యక్తి వారికి దేవుడు ఆరోగ్యం ఇచ్చి మరెన్నో సేవలు చేయాలని కొనియాడారు, సొంత స్వార్థం చూసుకునే ఈ కాలంలో, పేద విద్యార్థుల గుర్తించి వారి ఆత్మవిశ్వాసాన్ని పెంచేలా బట్టలు ఇవ్వడం దేవుడి ఇచిన వరం అన్నారు, సత్యనారాయణ కుటుంబానికి దేవుని దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలి. వారి సేవలకు మా హృదయపూర్వక నమస్కారాలు.అలాగే మా కాంగ్రెస్ పార్టీ కీర్తిశేషులు మాజీ మంత్రివర్యులు , మా పెద్దలు నా తండ్రి చెరుకు ముత్యం రెడ్డి, చూపిన సేవా మార్గమే నాకు స్ఫూర్తి. ప్రజాసేవే పరమావధిగా ఆయన ఎప్పుడూ చెప్పేవారు ఆయన ఆశయాలకు అనుగుణంగానే మా చందాయిపేట, చేగుంట ప్రాంతంలో ప్రతి కార్యకర్త ప్రజలకు అండగా ఉండాలి.

చందాయిపేట గ్రామం నుండి ఇలాంటి మంచి కార్యక్రమాలు మరిన్ని రావాలి. సత్యనారాయణని చూసి మరికొందరు ముందుకు రావాలి” అని అన్నారు.

చందాయిపేట గ్రామస్తులు కూడా సిద్ధమ్మ సత్యనారాయణ దంపతులను ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నవీన్, గ్రామ సర్పంచ్ తాలూకా మహేశ్వరి సాయిబాబా, ఉప సర్పంచ్ నగేష్ గుప్త, ప్రధానోపాధ్యాయురాలు, ఊర్మిళ, ఉపాధ్యాయుల సిబ్బంది, చేగుంట మహంకాళి ఆలయ కమిటీ చైర్మన్, సంద్రుగు సతీష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ జిల్లా నాయకులు చేగుంట మండల్ అన్ని గ్రామాల సర్పంచులు ఉప సర్పంచులు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సీనియర్ నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు,

# రైతులకు వ్యవసాయ అభివృద్ధి పై అవగాహన సదస్సు






సెప్టెంబర్ 22 (సీ కే న్యూస్) చేగుంట క్షేత్రం తండాలో ఎస్. ఎం. సెహగల్ ఫౌండేషన్ మరియు హెచ్‌డీఎఫ్‌సీ పారివర్తన్ ఆధ్వర్యంలో రైతులు, గ్రామాభివృద్ధి కమిటీ విడిసి సభ్యులు, లబ్ధిదారులు మరియు మహిళా రైతుల కోసం మంచి వ్యవసాయ పద్ధతులు (జిఏపీ గుడ్ అగ్రికల్చర్ ప్రాక్టీస్పై) పై అవగాహన సదస్సు నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ఎన్ఐపిహెచ్ఎం, హైదరాబాద్‌కు చెందిన శాస్త్రవేత్త డా. పి. శక్తివేల్ ముఖ్య అతిథిగా హాజరై రైతులకు సేంద్రియ ఎరువులు, వర్మీకంపోస్ట్, కంపోస్ట్ తయారీ విధానాలు, ఎరువుల వినియోగం, పోషక యాజమాన్యం, నేల ఆరోగ్యం మరియు పంటల ఉత్పాదకతపై సాంకేతిక అవగాహన కల్పించారు.

అలాగే శ్రీ శివశరణప్ప, శ్రీ గౌతమ్ సర్ పాల్గొని రైతులతో చర్చించారు. సదస్సులో వర్మీకంపోస్ట్ తయారీ కోసం హెచ్ డిపిసి వర్మీకంపోస్ట్ బెడ్, వర్మీవాష్ తయారీ మరియు వినియోగ విధానాలను ప్రదర్శన ద్వారా వివరించారు. పంట అవసరాలకు అనుగుణంగా సేంద్రియ మరియు రసాయన ఎరువులను సమతుల్యంగా వినియోగించడం, నేలలో సేంద్రియ పదార్థాల పెంపు, సూక్ష్మజీవుల చురుకుదనం వంటి అంశాలపై అవగాహన కల్పించారు.

కార్యక్రమంలో రైతులు, విడిసి సభ్యులు, లబ్ధిదారులు మరియు మహిళా రైతులు ఉత్సాహంగా పాల్గొని తమ అనుభవాలు, అభిప్రాయాలు మరియు సూచనలను పంచుకున్నారు. సదస్సులో నిర్వహించిన ప్రశ్నోత్తర కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్న వారికి పిఓపి పై ప్రాక్టీస్ ఫెరోమోన్ ట్రాప్స్ మరియు స్టిక్కీ ట్రాప్పు ప్రోత్సాహకంగా అందజేశారు.

ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో శ్రీ మిథిలేష, శ్రీ మణిదీప్, శ్రీమతి విజయ, శ్రీమతి ప్రగ్ణా సిరి మరియు శ్రీ చాంద్ బాషా సమన్వయం చేశారు.

గ్రామ సర్పంచ్ శ్రీ సుభాష్ మరియు గ్రామ కార్యదర్శి శ్రీమతి రాధా కార్యక్రమానికి సహకరించి, గ్రామ రైతులు మరియు విడిసి సభ్యుల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించారు.

ఎస్. ఎం. సెహగల్ ఫౌండేషన్ -- హెచ్‌డీఎఫ్‌సీ పారివర్తన్ భాగస్వామ్యంతో నిర్వహించిన ఈ సదస్సు ద్వారా రైతులకు శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులు, నేల ఆరోగ్యం, సమగ్ర పోషక యాజమాన్యం మరియు స్థిరమైన వ్యవసాయంపై ఉపయోగకరమైన సాంకేతిక అవగాహన కల్పించారు,

# గణపయ్యకు నైవేద్యం భక్తులకు అన్నప్రసాదం

**సత్తుపల్లి లోని మహా గణనాథుడి సన్నిధిలో రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి సేవాభక్తి పరిమళం..**

సికె న్యూస్ ప్రతినిధి సత్తుపల్లి: వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సత్తుపల్లిలో భక్తిభావం వెల్లివిరిసింది. రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సత్తుపల్లిలోని శ్రీ మహాగణపతి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.గణపతి మాలధారణ చేసిన భక్తులకు మంత్రి పొంగులేటి స్వయంగా అన్నప్రసాదం వడ్డించారు. అనంతరం శ్రీ మహాగణపతి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తిశ్రద్ధలతో నైవేద్యం సమర్పించారు.

వినాయక నవరాత్రి ఉత్సవాల ఆధ్యాత్మిక వాతావరణంలో మంత్రి భక్తులతో కలిసి కొద్దిసేపు గడిపారు. ఆ వినాయకుడి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, పలువురు నాయకులు పాల్గొన్నారు.



# గణనాథుని చెంతకు నందీశ్వరుడు

- గార్లఓడ్డు వరసిద్ధి వినాయక ఉత్సవాల చివరి రోజున అపురూప దృశ్యం..
- మతాలకు అతీతంగా లడ్డూ పాట.. చిన్నారుల సందడి

సీకే న్యూస్ ఖమ్మం జిల్లా ప్రతినిధి ఇస్లావత్ నరసింహ ఏన్కూరు సెప్టెంబర్ 22 2026: గార్లఓడ్డు శ్రీ శ్రీ శ్రీ వరసిద్ధి వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గార్లఓడ్డు గ్రామంలో తొమ్మిది రోజులుగా నిర్వహించిన గణనాథుని నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, చిన్నారుల సందడితో ఘనంగా ముగిశాయి. ఉత్సవాల చివరి రోజున గణనాథుని సన్నిధిలో చోటుచేసుకున్న ఓ ప్రత్యేక దృశ్యం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. నందీశ్వరుడు గణనాథుని చెంతకు వచ్చినట్లుగా కనిపించడంతో భక్తులు ఆసక్తిగా తిలకించారు.

తొమ్మిదో రోజు చివరి రోజున భక్తులు గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తుండగా నందీశ్వరుడు ఉత్సవ ప్రాంగణానికి చేరుకోవడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గణనాథుని సమీపంలో నందీశ్వరుడు కనిపించడంతో భక్తులు ఆ దృశ్యాన్ని అపురూపంగా భావించారు. గణనాథుడు, నందీశ్వరుడి సన్నిధితో ఉత్సవ ప్రాంగణం మరింత ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.

భక్తిశ్రద్ధలతో తొమ్మిది రోజుల ఉత్సవాలు

తొమ్మిది రోజుల పాటు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించారు. ప్రతిరోజూ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథుని




దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. చివరి రోజు భక్తుల రాకతో ఉత్సవ ప్రాంగణం సందడిగా మారింది.

మతాలకు అతీతంగా లడ్డూ వేలం

వినాయక ఉత్సవాల్లో నిర్వహించిన లడ్డూ వేలం పాట ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మతాలు, వర్గాలకు అతీతంగా గ్రామస్థులు ఉత్సాహంగా వేలం పాటలో పాల్గొన్నారు. ఎస్కే కాజా లడ్డూను వేలం పాటలో దక్కించుకోవడం విశేషంగా నిలిచింది. లడ్డూ వేలం సందర్భంగా చిన్నారులు సైతం ఉత్సాహంగా పాల్గొని ఆటపాటలతో సందడి చేశారు. చిన్నారుల ఉత్సాహాన్ని చూసి పెద్దలు ఆనందం వ్యక్తం చేశారు.

గ్రామస్థులు మతాలు, వర్గాలకు అతీతంగా ఒకచోట చేరి వినాయక ఉత్సవాల్లో పాల్గొనడం గ్రామ ఐక్యతకు ప్రతీకగా నిలిచింది. పరస్పర సహకారంతో తొమ్మిది రోజుల పాటు ఉత్సవాలను ఘనంగా నిర్వహించడంపై గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేశారు.